స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపుటి: 14 సంచిక: 182 :: హైదరాబాద్, బుధవారము 12 - 7 - 1961 :: 6 పేజీలు 7 నయాపైసలు

యు. పి. బిహార్ సరిహద్దు వివాదం

లక్నో, జులై 11: యు. పి. బిహార్ సరిహద్దు వివాదముపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి సి. బి. గుప్త బిహార్ ముఖ్యమంత్రి వినోదానంద్ ఝా జరిపిన సంప్రదింపులు విఫలమైనాయి. ఈ సంప్రదింపుల నిమిత్తమై ఇక్కడికి వచ్చిన బిహార్ ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళారు. ఈ రెండు రాష్ట్రాల సరిహద్దు వివాదం దీర్ఘకాలమైనది. గంగానదీ పరివాహము ప్రతి ఏడు బిహార్ రాష్ట్రపు కొన్ని గ్రామాల యు పి.కి, యు పి. గ్రామాల బిహార్‌కు మార్చుతూ ఉండటంవల్ల రెవెన్యూ పరిపాలనలో చిక్కులు ఏర్పడుతున్నాయి. ఈ విధముగా ఇప్పటికి 192 యు పి. గ్రామాలు బిహార్‌కు బదిలీ అయినవి.

సమితి అధ్యక్షుల మహారాష్ట్ర పర్యటన

హైదరాబాద్, జులై 11

ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయత్ సమితుల అధ్యక్షులకై మహారాష్ట్ర యాత్రను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

షోలాపూర్‌లోను ఇతర మహారాష్ట్ర ప్రాంతాలలోను భూసార సంరక్షణకు తీసుకొనే చర్యలు సమితుల అధ్యక్షులకు చూపించబడుతుంది. భూసార పరిరక్షణను గూర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఒక ఫిలిమ్‌ను తీసే ఏర్పాట్లు చేసింది.

కుల, మత సంకుచితత్వాలనే బోనునుండి విడివడాలి

అప్పుడే జాతీయ ఐక్యత, దేశాభివృద్ధి తధ్యం

జబల్‌పూర్‌లో ప్రధాని నెహ్రూ ప్రసంగం

జబల్‌పూర్, జులై 11

కుల, మత, వెనుకబడిన తత్వాలనే మానసిక బోనులనుండి ప్రజలు విడివడి ఆధునిక యుగంలో ప్రవేశించాలని, జాతీయత, ఐక్యతా భావాల ప్రాతిపదికపై ప్రస్తుత కర్తవ్యాల నిర్వహించాలని ప్రధాని నెహ్రూ నేడు ఉద్బోధించారు.

రెండు రోజుల మకాంకై ఇక్కడికివచ్చిన ప్రధానినెహ్రూ ప్రజలకు చేసిన విజ్ఞప్తిలో ఈ తత్వాల విడనాడనిది భారత దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థా నిర్మాణంగాని సోషలిజం జాతీయతా భావాన్ని రూపొందించడంగాని సాధ్యం కాదని హెచ్చరించారు.

జబల్‌పూర్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశములో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ గత ఫిబ్రవరిలో ఇక్కడ జరిగిన మత కలహాల ఖండించారు. ఆ కలహాలు ప్రజలు సాంఘికముగా వెనుకబడి ఉండటానికి జాతీయతా భావము పౌర చైతన్యం లేమికి నిదర్శనాలని, సాంప్రదాయకమైన సంకుచితతత్వాల బోనుల్లో ప్రజల మనస్సులు ఎలా బంధింపబడి ఉన్నాయో అవి వివరించి చెప్తున్నాయని తెలిపారు. ఇట్టి భావాల విడవాడి ఆధునిక యుగములో ప్రవేశించాలని ఈ శక్తులు మన జాతీయతకు ప్రమాదముకలిగించడాన్ని నిరోధించాలని ప్రధాని కోరారు.

హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు లేక మరే వర్గాల వారయినా సరే అంతా అభివృద్ధి నిరోధక భావాల విడనాడాలని జాతీయతా భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

శ్రీ నెహ్రూ నగర వీధులగుండా వెళ్ళినప్పుడు వేలాది ప్రజలు రోడ్డుకు ఇరువైపులా నిలబడి జయజయ ధ్వానాలతో స్వాగతము పలికారు.

కేంద్ర పరిపాలిత ప్రాంతాలు

న్యూఢిల్లీ, జులై 11

ప్రభుత్వ శాసన నిర్మాణ మరియు కార్యనిర్వాహక అధికారులతో ప్రజలకు సంబంధం కల్పించేందుకుగాను కేంద్ర పరిపాలిత ప్రాంతాలగు హిమాచల్ ప్రదేశ్, మణిపూర్ త్రిపురా పరిపాలనా వ్యవస్థలో తగుమార్పులు ప్రవేశపెట్టుటకు కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నది.

కటక్‌కు ప్రమాదము తప్పింది

ఒరిస్సా ముఖ్యమంత్రి ప్రకటన

కటక్, జులై 11

కటక్‌కు వరదల ప్రమాదము పూర్తిగా తప్పిందని ఒరిస్సా ముఖ్యమంత్రి విజయానంద్ పట్నాయక్ నేడు ప్రకటించారు.

మహానది కాత్‌జురి నీరు నెమ్మదిగా పెరిగినా ఆందోళన పడవలసిన అవసరంలేదని కాత్‌జురి నీరు ప్రమాద స్థాయికి రెండుఅడుగులకన్నా అధికం కాలేదన్నారు వీరు.



ప్లానింగుకు సంబంధించిన ప్రభుత్వ శాఖాధిపతులు, కార్యదర్శుల 31 వ కోఆర్డినేషన్ సమావేశంలో ప్లానింగు కమిషన్ సభ్యుడు శ్రీ సి. ఎం. త్రివేది ప్రసంగించారు. సెక్రెటేరియట్ కమిటీ హాలులో ఈ సమావేశం ఈ నెల 10 వ తేదీన జరిగింది.

ప్రాథమిక సహకార విక్రయ సంఘాలు

తృతీయ ప్రణాళికలో నూతనముగా 40 నెలకొల్పుటకు ప్రభుత్వ సంకల్పం

హైదరాబాదు, జులై 11

తృతీయ ప్రణాళికా కాలములో రాష్ట్రంలో 40 నూతన ప్రాథమిక సహకార విక్రయ సంఘాలను నెలకొల్పుటకుద్దేశింప బడిందని ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడిచట విలేఖరుల సమావేశంలో తెలిపారు.

విక్రయ సంఘాల వాటాధనానికై తృతీయ ప్రణాళికలో 19.50 లక్షలు కేటాయించ బడినవని ప్రస్తుతం రాష్ట్రములో 195 ప్రాథమిక సహకార విక్రయసంఘాలు ఒక అపెక్స్ విక్రయ సమాఖ్య యున్నవని వీటి వాటాధనానికై ప్రభుత్వం 46 లక్షలు వెచ్చించిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

50 ప్రాసెసింగ్ కేంద్రాలు

ప్రతి ముఖ్య వాణిజ్య కేంద్రంలో వ్యవసాయోత్పత్తులను ప్రాసెస్‌చేసేందుకై ఒక విభాగాన్ని యేర్పాటు చేయుటకు ప్రభుత్వముద్దేశించిందని, అట్టి ప్రాసెసింగ్ కేంద్రాల సౌకర్యం లేనందువల్ల ప్రయివేటు వ్యాపారులతో సహకార విక్రయ సంఘాలు పోటీకి నిలువలేకున్నాయని, అందుకే తగురీతిలో విక్రయ పనులనుకూడ చేపట్టలేకుండా యున్నాయని రైస్ మిల్లులు, వేరుశనగ డెకార్టికేటర్లు, నూనెతీయు మిల్లులు, కాటన్ గిన్నులు, జనుపనారను వేళ్ళుగాకట్టు ప్లాంటులు. చెఱకురసం తీయుయంత్రాలు, పసుపు ప్లాంటులు మొదలగు 50 ప్రాసెసింగ్ కేంద్రాలనేర్పాటు చేయుటకై 45 లక్షలు తృతీయ ప్రణాళికలో కేటాయించబడినవని మంత్రి అన్నారు.

665 గోదాముల నిర్మాణం

"665 గోదాముల నిర్మాణానికై ప్రభుత్వం సహకార సంఘాలకు సహాయమందించేందుకై తలపెట్టింది. వీటిలో 600 గ్రామ ప్రాంతాలలోనే నిర్మింపబడతాయి. తృతీయ ప్రణాళికలో నిర్మింపబడు ఈ 600 గోదాములకు ఒక్కొక్కటి దానికి 10వేలు ఖర్చు అవుతుంది. మిగతా 65 గోదాములు ఒక్కొక్కటి 25వేల ఖర్చుతో నిర్మింపబడతాయి. గోదాముల నిర్మాణానికయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. ఖర్చులో 75 శాతం ఋణరూపంలోను 25 శాతం సబ్సిడీ రూపములోను యివ్వబడుతుంది" అని శ్రీ రంగారెడ్డి తెలిపారు.

వ్యవసాయోత్పత్తులను సక్రమపద్ధతిలో ప్రాసెస్ చేయుటకు నిల్వయుంచుటకు సౌకర్యాలు కలిగించకుండా వ్యవసాయ సరఫరా సౌకర్యాలను యెంత విస్తృత మొనర్చినా లాభముండదని మంత్రి అభిప్రాయపడ్డారు.

రోడ్డు రవాణా అధికారుల కొరకు శిక్షణపరిశోధనా సంస్థ

పథకం వివరాలు రూపొందించేందుకై ప్రత్యేక సంఘం

శ్రీనగర్, జులై 11

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూరులో రోడ్డురవాణా అధికారులకొరకు ఒక కేంద్ర శిక్షణ పరిశోధనా సంస్థ నెలకొల్పేందుకై ఒక పథకము యొక్క అంచనాలు వివరాలు తయారుచేసే నిమిత్తం ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించడానికి ప్రభుత్వ రవాణా సంస్థల సమావేశం నిశ్చయించింది. ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

ఈప్రత్యేక సంఘం ఇతరవిషయాలతోపాటు ఈపథకంఅమలు పరచడానికి ఎంతమేరకు విదేశీ సహాయం అవసరమవుతోందో కూడా పరిశీలిస్తుంది. ఈ పథకం మూలముగా రోడ్డు రవాణాకు సంబంధించి కేవలం పరిశోధనావాకాశాలు కల్పించడమే కాకుండా మేనేజిమెంటు నిర్వహణకు సంబంధించిన శిక్షణ ఇవ్వడం కూడా జరుగుతుంది. ఈ పథకానికిచెందిన ఒక ప్రధానాంశమేమంటే ప్రభుత్వ సంస్థలు, ప్రయివేటు సంస్థలు ఈ రెండింటిలో దేనిలో పనిచేస్తున్నవి వ్యామకులకయినా ఈ శిక్షణ యిస్తారు.

యాత్రా వ్యవహారాల శాఖ డైరెక్టర్ జనరల్ ప్రధానమయిన ప్రదేశాల మధ్య ఎయిర్ కండిషన్డు బండ్లు నడుపవలసిన అవసరం ఎంతో ఉన్నదని, విదేశ యాత్రికుల కొరకు అర్హులయిన గైడ్లను కూడా పంపాలని అన్నారు. ఇటువంటి సర్వీసు నటపడంలో ప్రస్తుతం ఎదురౌతున్న వివిధ ఇబ్బందులు- అందుకు ముఖ్యముగా ఎయిర్ కండిషను చేయడానికి అవసరమయ్యే సాధన సామగ్రి, విడిభాగాల దిగుమతికి సంబంధించిన ఇబ్బందులను గురించి ఈ సమావేశం చర్చించింది.

ఇటీవలి సంవత్సరాలలో ప్రజలు స్వదేశంలో వివిధ ప్రాంతాలకు విహారయాత్రలకు విరివిగా వెళ్లడం జరుగుతోందని ఈ సమావేశము గుర్తించింది. స్వదేశీ విదేశీ యాత్రికులు యీ ఇద్దరికీ కూడా ఎయిర్ కండిషన్డు సర్వీసులు ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిశ్చయించింది. అటువంటి సర్వీసులు ప్రవేశ పెట్టడానికి సాధ్యమయిన చోట్లల్లో వెంటనే తగు ప్రయత్నాలు జరగాలని కూడా యీ సమావేశము అమోదించింది.

నైఋతి ఆఫ్రికా పరిస్థితి

భద్రతామండలి చర్చకుతేవాలని ఆఫ్రికన్ ప్రతినిధుల అభిలాష

న్యూయార్క్, జులై 11

నైఋతిఆఫ్రికా పరిస్థితిని భద్రతామండలి చర్చించాలని ఆఫ్రికన్ రాజ్యముల ప్రతినిధులు వాంఛిస్తున్నారని సమితిలోని ఘనా స్థిర ప్రతినిధి తెలిపారు.

నైఋతి ఆఫ్రికా పరిస్థితి అంతర్జాతీయ శాంతిభద్రతలకు భంగం కల్గించే విధంగా ఉన్నదా? లేదా? భద్రతామండలి ఈ వ్యవహారాన్ని చర్చించాలని కోరాలా వద్దా? తేల్చుకొనేందుకు సమితిలోని ఆఫ్రికా ఆసియా రాజ్యాలు నేడు నిర్ణయించుకోగలవు.

కృష్ణా డివిజన్ ఆర్.టి.సి. కంట్రోలర్ కార్యాలయం

హైదరాబాద్, జులై 11

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వే విజయవాడలోని బస్‌స్టాండ్ దాపులలో నిర్మించబడిన నూతన భవనాలలోకి మచిలీపట్నంలోని కృష్ణాపురము ఆర్.టి.సి. కంట్రోలర్ కార్యాలయం తరలించబడుచున్నది. ఈ నెల 15 నుంచి యీ డివిజనల్ కార్యాలయం విజయవాడలో పనిచేయుట ప్రారంభిస్తుంది.

లండన్‌లో గగారిన్

లండన్, జులై 11

రష్యన్ రోదసి యాత్రికుడు మేజర్ యూరిగగారిన్ పశ్చిమ ఐరోపా పర్యటనలో నేడు లండనుకు విచ్చేశాడు. లండన్ విమానాశ్రయములోను అక్కడి నుండి సోవియటు రాయబార కార్యాలయానికి వెళ్ళే 12 మైళ్ళ త్రోవపొడవునను ఘన స్వాగతము ఇవ్వబడింది.

కేరళలో వరదలవల్ల నష్టం

త్రివేండ్రం, జులై 11

కేరళలో వరదలవల్ల కలిగిన నష్టం రు. 8 కోట్ల వరకు ఉంటుందని కేరళ ముఖ్యమంత్రి పట్టంతానుపిళ్ళై తెలిపాడు. ఈ వరదలవల్ల 85 గురు చనిపోయారు. లక్షా 60 వేల మంది నిర్వాసితులయినారు.

బెంగ్లూర్‌లో ఎయిరోనాటికల్ లేబొరేటరీ

న్యూయార్క్, జులై 11

బెంగ్లూరులో ఎయిరోనాటికల్ పరిశోధనాశాల నిర్మాణానికై భారత ప్రభుత్వానికి సమితి ప్రత్యేక నిధి నుండి సహాయము లభించగలదు. ఈ పరిశోధనాశాల 8096700 డాలర్లతో ఐదేండ్లలో నిర్మించబడుతుంది. దీనికి భారత ప్రభుత్వము 6657 వేల డాలర్లను సమితి ప్రత్యేక నిధి 1439700 డాలర్లను ఖర్చు పెడ్తుంది.

ఢిల్లీకి శ్రీ పాటిల్ రాక

న్యూఢిల్లీ, జులై 11

యునైటెడ్ స్టేట్సు సోవియటు యూనియన్ యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాల అరువారాలు సర్వత్రించిన మీదట కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఎస్. కె. పాటిల్ నేడు ఢిల్లీకి తిరిగి వచ్చారు.

బ్యాంకు కాతాల బదిలీ

ఇండో-పాకిస్తాన్ ఒప్పందం

న్యూఢిల్లీ, జులై 11

శరణార్థుల బ్యాంకు కాతాలను బదిలీ చేయడానికి వారి శాఖలుకు లాకర్లలోని వస్తువులను సేకరించే విషయాలలో అవలంబించవలసిన సమగ్ర విధానము గురించి ఇండియా, పాకిస్తానులు ఒక అంగీకారానికి వచ్చాయని ఒక సంయుక్త ప్రకటనలో తెలియ చేయబడింది. చరాస్తులు, బ్యాంకింగు ఒప్పందాలమేరకు నెలకొల్పిన అమలు సంఘం రెండురోజుల సమావేశానంతరము పై ప్రకటనచేయబడింది.

భారత, పాకిస్తాన్‌ల పునరావాస శాఖల మంత్రులు లోగడ కలకత్తాలో సమావేశమైనప్పుడు నిర్వాసిత భారతీయ బ్యాంకులను శరణార్థుల ఆస్తుల చట్టం నిబంధనల నుంచి మినహాయించి వాటిని శరణార్థేతర బ్యాంకులుగా ప్రకటించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసే విషయంలో అంగీకరించబడింది.

పైఅమలు సంఘం శాఖలుకు భారతీయ ప్రతినిధివర్గానికి భారత ప్రభుత్వ పునరావాసశాఖకార్యదర్శి శ్రీధర్మవీర పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి పాకిస్తాన్ పునరావాసశాఖ కార్యదర్శి శ్రీ యం. హెచ్. సుఫీ నాయకత్వము వహించారు. బ్యాంకు కాతాలన్నీ డబ్బుతోసహా 1961 సెప్టెంబరు 30 న బదిలీ చేస్తారు.

వాషింగ్‌టన్‌కు అయూబ్ రాక

వాషింగ్‌టన్, జులై 11

పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ నేడు ఇక్కడికి మూడురోజుల పర్యటనకై వచ్చాడు. యునైటెడ్ స్టేట్సు అధ్యక్షుడు కెన్నడీ ఆతన సతీమణి తదితరులు స్వాగతము చెప్పారు.

పోర్చుగీసు నౌక ప్రమాదం

చనిపోయినవారిసంఖ్య 147 అని అంచనా

బీరా, జులై 11

నాల్గు దినాలుగా తగులబడుతూ సముద్ర మధ్యంలో మునిగిపోయిన పోర్చుగీసునౌక "సాపే" లో ఉన్నవారిలో 147 మంది చనిపోయి ఉండగలరని నేడు భావించబడుతున్నది.

నౌకలో 480 మంది ఉన్నారనీ వారిలో 299 మంది, మొత్తం 54 గురు నావికులలో 34 గురు కాపాడబడినారు.

బేగంపేటలో సచివాలయ నిర్మాణం

చాదర్‌ఘాటు, ఖైరతాబాద్ మండల్ కాంగ్రెస్ కమిటీల వ్యతిరేకత

హైదరాబాద్, జులై 11

బేగంపేటలో సచివాలయాన్ని నిర్మించుటవల్ల నగరములోని పెక్కు సంస్థలు యింత వ్యతిరేకతను కనబరచాయి. కొన్ని సంస్థలింకా కనబరచుచున్నవి.

చాదర్‌ఘాట్ మండల్ కాంగ్రెసు కమిటీ మొన్న శ్రీ ఎన్. దేవయ్య అధ్యక్షతన సమావేశమై బేగంపేటలో సచివాలయాన్ని నిర్మించుటకు వ్యతిరేకిస్తూ తీర్మానించింది. బేగంపేటలో నిర్మించుటకు బదులు ప్రస్తుత భవనాలనే విస్తృతం చేయాలని యీ కమిటి కోరింది.

ఖైరతాబాద్ మండల్ కాంగ్రెస్ కమిటీకూడయిట్టితీర్మానాన్నే చేసింది.

మద్రాసు రాష్ట్ర వరద బాధితులకు విరాళం

మద్రాసు, జులై 11

మద్రాసు రాష్ట్రంలో వరద బాధితులసహాయార్థం ప్రధాని తమజాతీయ సహాయతా నిధి నుండి రు. 25 వేల విరాళాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు అందజేశారు.

సెక్రెటేరియట్ నిర్మాణ ప్రతిపాదన

నగర కార్పొరేషన్ అసంపూర్తి చర్చ

హైదరాబాదు, జులై 11

బేగంపేటలో రాష్ట్ర ప్రభుత్వ సెక్రెటేరియట్ నిర్మాణప్రతిపాదనపై హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ నేడు నాలుగు గంటలపాటు అసంపూర్తి చర్చను జరిపింది. కార్పొరేషన్ సమావేశం రేపు గూడా జరుగగలదు.

జులై 17 న కాంగో పార్లమెంటు సమావేశం

లియోపాల్డువిల్లి, జులై 11

కాంగో పార్లమెంటు దిగువసభ అధ్యక్షుడు జోసఫ్ కాసాంగో ఈనెల 17న కాంగో పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటుచేస్తూ ఉత్తర్వు చేశాడు. దేశపు వివిధ భాగాల నుండి పార్లమెంటు సభ్యుల లియోపాల్డువిల్లికి చేరవేయడానికి సమితి కమాండ్ తగుఏర్పాట్లు చేస్తున్నది.

సహకార సేద్య రాష్ట్ర సలహాబోర్డు

హైద్రాబాద్, జులై 11

రాష్ట్రప్రభుత్వంలో సహకార సేద్య సలహాబోర్డును ఏర్పరచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలిపారు. సహకార వ్యవసాయానికై సహకారసంస్థల జాయింట్ రిజిస్ట్రార్ ఒకరిని ప్రత్యేకముగా నియమించుటకు గూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వీరన్నారు.

ప్రణాళికా సమన్వయ సంఘ సమావేశం

ద్వితీయ ప్రణాళికలో చేపట్టిన, తృతీయ ప్రణాళికలో చేపట్టనున్న పథకాల సమీక్ష

హైద్రాబాద్, జులై 11

ప్రణాళిక సమాచార మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షతన నిన్న సమావేశమైన సమన్వయ సంఘం ద్వితీయ ప్రణాళికలో చేపట్టిన పథకాలను, తృతీయ ప్రణాళికలో చేపట్టాల్సిన పథకాలను సమీక్షించింది.

ప్రభుత్వశాఖాధిపతులు, కార్యదర్శులతో కూడిన ఈ సంఘ సమావేశములో ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ సి. ఎమ్. త్రివేది, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

ద్వితీయప్రణాళిక పనులు విజయవంతముగా సాగినవని, కొన్ని సందర్భాలలో ప్రణాళిక ఆశించిన దానికన్నా అధికమే సాధించబడిందని శ్రీ రంగారెడ్డి విలేఖరులకు చెప్పారు.

ద్వితీయ ప్రణాళికా కాలములో రు. 181.1 కోట్లు ఖర్చుపెట్టాల్సిఉంటే రు. 189.5 కోట్లు ఖర్చు పెట్టబడినవి. ప్రణాళికలో నిర్దేశించిన మొత్తాలకన్నా అధికమొత్తాలను ఖర్చుపెట్టిన రాష్ట్రాలు దేశమంతటిలో మూడే ఉన్నవి. అవి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలని మంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళికను ప్రస్తావించి 1346 పథకాలకుగాను ప్రణాళిక మొదటి సంవత్సరంలో 177 పథకాలకు మంజూరీ యివ్వబడిందని ఆయన చెప్పారు. పథకాల మంజూరీ విషయములో జరుగుచున్న జాప్యమును గూర్చి సమన్వయ సంఘం చర్చించినది. సమయాన్ని వృథాపుచ్చక వివిధ పథకాలను వీలయినంత శీఘ్రముగా మంజూరు చేయించుకోవలసిన అవసరముందని శ్రీ త్రివేది అన్నారు.

ఈ సంవత్సరం మే 1961 వరకు రెండు మాసాలలో ఆంధ్రప్రదేశ్ రు. 899.60 లక్షలు ఖర్చుపెట్టిందనీ, గత సంవత్సరం ఇదే సమయములో 888.47 లక్షలు ఖర్చు పెట్టబడినవని మంత్రి చెప్పారు.

పరిపాలనా యంత్రాంగమును సమర్థవంతమొనర్చుటకు తీసికోవలసిన చర్యలనుగూర్చి పొదువునుగూర్చి యీ సమావేశంలో పరిశీలన జరిగింది. ద్వితీయ ప్రణాళికకు సంబంధించిన జిల్లా, బ్లాకువారీ అభివృద్ధులను సమీక్షలను ప్రజకు తెలియజేసేందుకై ప్రచురించాలని యీ సమావేశంలో నిర్ణయించ బడింది.

ఈ సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్‌లో సహకార సేద్యాన్ని చేపట్టుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ప్రతిజిల్లాకు ఒక పైలెట్ ప్రాజెక్టుమంజూరుచేయబడిందని, ప్రతిపైలెట్ ప్రాజెక్టులో 10 సహకార సంఘాలుంటాయని, యీ సంవత్సరం మూడు జిల్లాలలో ప్రాజెక్టులు ప్రారంభింపబడునని ఆ మూడు జిల్లాలేవో త్వరలో నిర్ణయింప బడతాయని, యీ ప్రాజెక్టులు ప్రభుత్వ, ప్రయివేటు భూములపై అమలుపరచబడుననిమంత్రి శ్రీరంగారెడ్డి చెప్పారు.

తృతీయ ప్రణాళికలో లభ్యమగు మానవశక్తినికూడ కమిటి పరిశీలించింది. సింథెటిక్ డ్రగ్ ప్రాజెక్టుకయి రాష్ట్రానికి 8 వందల ఇంజనీర్లు (60 శాతం కెమికల్, 20 శాతం ఎలక్ట్రికల్, 10 శాతం మెకానికల్, 10 శాతం సివిల్) అవసరము. వివిధ ప్రాజెక్టులకయి మొత్తం 2800 మంది ఇంజనీర్లు అవసరమౌతారు. కనుక సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరుతో సంప్రదించి అవసరమగు ఇంజనీర్లకు శిక్షణావకాశాలు కల్పించే అవసరమేర్పడిందని కెమికల్ యింజనీరింగ్‌లో ఆదనపు స్థానాలు కల్పించుటకు ఆంధ్ర, ఉస్మాని యా విశ్వవిద్యాలయాలు కోరబడతాయని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

భూసార పరిరక్షణ, పరిపాలనా విధానాన్ని పరిశీలించు నిమిత్తం వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి నాయకత్వంలో ఒక అధికారుల బృందం షోలాపూర్ (మహారాష్ట్ర)కు అంప బడిందని మంత్రి వెల్లడించారు. ఈ అధికారులు అచట శిక్షణకూడ పొందారు. ఇదేవిధంగా కొందరు పంచాయత్ సమితి అధ్యక్షుల నచటికంపు ప్రతిపాదనయుందని భూసార పరిరక్షణపై ఒక చిత్రము కూడ నిర్మించ బడుచున్నదని మంత్రి తెలిపారు.

ట్యూషన్ ఫీజు హెచ్చింపు సమస్య

నగర కళాశాలల విద్యార్థుల సమ్మె

హైద్రాబాద్, జులై 11

యూనివర్సిటీ మరియుస్థానిక కళాశాలలలోని విద్యార్థులలో చాలామంది ట్యూషన్ ఫీజు హెచ్చింపునకు నిరసనగా నేడు తరగతులకు హాజరుకాలేదు.

తర్వాత వీరంతా నిజాంకళాశాల ఆవరణలో సమావేశమై రేపుగూడా సమ్మెచేయుటకు నిర్ణయించారు. 13వ తేదీ నుండి మూడు రోజులపాటు విద్యార్థులంతా కళాశాలలకు హాజరై యూనివర్సిటీ అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలించుటకుఅవకాశాన్ని యివ్వనున్నటుల విద్యార్థుల చర్యా కమిటి చైర్‌మెన్ కృష్ణమూర్తి తెలిపారు. అప్పటికి ట్యూషన్ ఫీజు తగ్గింపునకై సముచితచర్య తీసుకోబడనిచో అనిర్ణీతంగా సమ్మె సాగించడం కొందరు విద్యార్థులు నిరశనదీక్షబూనడము జరుగుతుందని ఈతను సూచించాడు.

అసిస్టెంటు వేల్యుయేషన్ ఆఫీసర్ బర్తరఫ్

న్యూఢిల్లీ, జులై 11

ప్రత్యేక పోలీస్ సంస్థకు చెందిన అంబాలాశాఖ వీధి ఒకవేల్యుయేషన్ ఆఫీసరుపై దర్యాప్తు జరిపింది. ప్రాతిపదికగా ఆ దర్యాప్తు డిపార్టుమెంటు ద్వారా అతనిపై జరిగిన విచారణ ఫలితంగా ఆ అధికారి పనిలోనుండి బర్తరఫ్ చేయబడ్డాడు.

గృహాలు విలువ నిర్ణయించేసందర్భములో యీ అధికారి అనేక మంది వ్యక్తులను లంచం ఇమ్మని కోరాడు.

400 మీటర్ల పరుగులో మిలాసింగ్ గెలుపు

సార్‌బ్రుకెన్, జులై 11

యిక్కడ జరుగుతున్న ఇంటర్నేషనల్ అథ్లెటిక్ ఆటలపోటీలో భారతీయ క్రీడల నిపుణుడు మిల్కాసింగ్ 400 మీటర్ల పరుగును 47 సెకండ్లలో గెలిచాడు.

రేగ్వాల్ పంచ్‌కు తీవ్రమైన గాయాలు

గాఢనిద్రలో నున్నపుడు అపరిచితులెవరో పెద్దరాయిని మీద వేశారట

జహీరాబాదు, జులై 11

రేగ్వాల్ పంచాయత్ కమిటి సభ్యుడు శ్రీ రాజప్ప జూలై 8 న రాత్రివేళ గాఢనిద్రలో నున్నపుడు యెవరో అపరిచిత వ్యక్తులు ఒక పెద్ద రాయిని మీదవైచి గాయపరచారు.

ఏదో ఒక దురుద్దేశంతో కొందరు రాజప్ప యింటిలోకి ప్రవేశించి, ఆయనచట పరుండి యుండుటచూచి ఒక రాయిని మీదవైచి పారిపోయారట. రాయిమీదపడుటతోనే రాజప్ప పెద్దకేకలేస్తూ సహాయాన్ని అభ్యర్థించగా యింటిలోనివారు, యిరుగుపొరుగు వారు అచ్చోటికి వెళ్ళి ఆయనను జహీరాబాద్ వైద్యాలయానికి చేర్చారు. కాని పరిస్థితి ప్రమాదకరముగాయుందని తెలిసింది. సమాచారమందిన వెంటనే పోలీస్ అచటికి వెళ్ళి పరిశోధనలారంభించింది.

ప్రకటన

ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి (భారత ప్రభుత్వము తీసుకోబడినది) చే సుపీరియర్ కిరసనాయిల్ (వాటర్ వైట్) అమ్మకమునకు ప్రథమపర్యాయము వారము రోజులలోపు హైదరాబాద్‌కు దిగుమతి అగుచున్నదని తెలుపుటకు సంతసించుచున్నాము.

కిరసనాయిల్ వ్యాపారులు, కొనుగోలుదారులు మమ్ముల సంప్రతించి సరసమైన ధరలకు తీసుకోగలరని కోరుచున్నాము.

హైద్రాబాద్ కోఆపరేటివ్ సెంట్రల్ ట్రేడింగ్ సొసైటి లిమిటెడ్, తరఫున

టెలిఫోన్: 4289. 5-8-655, స్టేషన్ రోడ్;
టెలిగ్రామ్ "కానల్టి" (ఆర్డిస్ సర్కిల్ వద్ద, హైదరాబాద్-1.
(సం) తోగయ్య, జనరల్ మేనేజర్.

తృతీయ ప్రణాళికా కాలములో విద్యుచ్ఛక్తి

7 మిలియను కిలోవాట్లఉత్పత్తి గూర్చి మరికొన్ని వివరాలు

న్యూఢిల్లీ, జులై 11

1966 నాటికి మరో 7 మిలియను కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికాగలదని తాజా అంచనాలనుబట్టి తెలుస్తున్నది.

ద్వితీయ ప్రణాళికా కాలములో పూర్తయిన పథకాల ఫలితంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మరో 0 33 కిలోవాట్లు పెరిగింది. తొలి ప్రణాళిక ఆఖరుకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 3.4 మిలియను కిలోవాట్లు.

తొలి ప్రణాళిక తాలూకు 94, ద్వితీయ ప్రణాళిక తాలూకు 14 గాక తృతీయ ప్రణాళికలో 184విద్యుచ్ఛక్తి పథకాలు చేర్చబడ్డాయి. తొలి ప్రణాళిక తాలూకు పథకాలలో 57ద్వితీయ ప్రణాళికా కాలములో పూర్తయినాయి.

తొలి ప్రణాళికా కాలములో అమలు ప్రారంభించి తృతీయ ప్రణాళికాకాలములో కూడా అమలుజరిగే 14 విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలోనూ తుంగభద్ర (కుడి కాలువ) జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు మొదటి దశ; తుంగభద్ర (ఎడమ కాలువ) జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు మొదటి దశ కూడా చేరివున్నాయి. ద్వితీయ ప్రణాళికలో చేర్చిన 230 పథకాలలోనూ 14అమలు జరపడానికి వీలులేకపోయింది. వాటిలో దేవనూర్ జల విద్యుచ్ఛక్తి పథకం (ఆంధ్రప్రదేశ్) ఒకటి.

తొలి ప్రణాళికాకాలము ఆఖరుకు 10,000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించబడ్డాయి. ద్వితీయ ప్రణాళికా కాలములో 18 000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించబడ్డాయి. తృతీయ ప్రణాళికా కాలములో మరో 20,000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పిస్తారు.

తృతీయ ప్రణాళికా కాలములో కొత్త విద్యుచ్ఛక్తి పథకాలకు, పాత పథకాలకు 1094 కోట్ల రూపాయలు కేటాయించారు. అందులో 1044 కోట్ల రూపాయలు పబ్లిక్ రంగానికి, 50 కోట్ల రూపాయలు ప్రయివేటు రంగానికి కేటాయించారు.

పారిశ్రామిక అభివృద్ధి పెంపొందుతున్న కొద్దీ విద్యుచ్ఛక్తికి గిరాకీ పెరిగింది. తృతీయ ప్రణాళికా కాలములో అదనముగా ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి నగర గ్రామ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి కొరతను చాల వరకూ తీర్చగలదు.

1961-62 వ సంవత్సరానికి

భారతప్రభుత్వస్కాలర్‌షిప్పులరిన్యూవల్ కొరకు నిమ్నజాతులు, నిమ్నతెగలు, వెనుకబడిన తరగతులవారి నంచి దరఖాస్తు ఫారములు స్వీకరించడానికి 1961 జులై 31 వ తేదీవరకు గడువు పొడిగించబడినది. దరఖాస్తులను హైదరాబాద్‌లోని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయములో దాఖలుచేయవలెను. ఇందుకు సంబంధించిన ప్రకటన గత జూన్‌లో వెలువడింది.

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, గుంటూరు.

రీజనల్ అసిస్టెంట్

డా॥ అబూల్కలాంబద్రొద్దీన్

ఇట్లు వ్రాయుచున్నారు. నేను యిది వ్రాయుటకు చాల సంతసిస్తున్నాను. పది సంవత్సరములనుండి అవసరమనిపించినపుడల్లి నేత్రపరీక్షానిపుణులు డాక్టర్ లుఖ్మాన్ గారితో నేత్ర పరీక్ష చేయించుకొనుచున్నాను. మరియు వారు ఎన్నిక చేసిన కంటి అద్దములే వాడుచున్నాను. చాల లాభకరంగా కండ్లకు ఆరోగ్యంగా రుజువు అగుచున్నవి. ఈ మధ్యనే నా కూతురు కంటి పరీక్ష డాక్టర్ లుఖ్మాన్ గారిచే చేయించి, కంటి జోడు యిప్పించితిని, నా కూతురుకు యీ జోడు చాల లాభకరమనిపించినది డాక్టర్ లుఖ్మాన్ గారు కంటిపరీక్షా నిపుణత్వములో సాటిలేని గొప్ప అనుభవజ్ఞుడనుటలో యేలాటి సందేహములేదు. వీరి అనుభవమువల్ల యెల్లరును లాభపడుదురని ఆశిస్తున్నాను. నా అనుభవమే వీరి గొప్పతనమును యెల్లరకు తెలియచేసి వారును లాభపడుటకు ప్రోత్సహించినది

24-3-59 (సం॥)

మీరును మీ నేత్ర వ్యాధులు దూరము చేసికొని ఆరోగ్యము పొందుటకు డాక్టర్ గారి సేవల పొందగలరు.

నోట్:- మహిళలకు ప్రత్యేక పద్ధాయేర్పాట్లు గలవు.

శ్రీ వ సం॥ నిజ జ్యేష్ఠ బ॥ అమావాస్య
రా. 12-41 అ॥ వ. 11-1
రా. వ. 12-21 మొ: 2-8 వరకు
(శాలివాహన శకము: 21-4-1883)
12-7-1961 బుధవారము

> "వ్యక్తమునకుఁ బ్రభవం బవ్యక్తం బాతత్త్వము నకు నవుల యనువచో యుక్తికిఁ బరాయణం బగు భక్త పరాధీను భవ్య భావ్యను తింతున్."
>
> — భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

12 జూలై 1961

బుధ వారము

వరదల ఆగడము

ప్రతి సంవత్సరము మన దేశములోని నదులు ఉప్పొంగినందువలన కలుగుచున్న వరదల వలన అపారమైన నష్టము సంభవించుచున్నది. ఈ వారము దక్షిణ దేశములోని మద్రాసు, కేరళ రాష్ట్రాలలో నదుల వరదల వలన జరిగిన నష్టము ప్రతికా పాఠకులకు తెలిసియే యున్నది. నదుల వరదల వలన కలుగు నష్టాలు మన దేశములో వార్షిక సంఘటనలై పోయినవి. ఆస్తి నష్టముతోపాటు ప్రతి సంవత్సరము ప్రాణ నష్టము కూడ జరుగుచున్నది, ఈ సంఘటనల నివారణను గూర్చి తీవ్రముగా ఆలోచించవలసి యుండును. వరద బాధితులకు సంపూర్ణ సహాయము జరుగగలదని విశ్వసించుచున్నాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ మార్గమున తీసికొనుచున్న శ్రద్ధ ప్రశంసనీయమైనది.

కేరళలో అపారమైన నష్టము జరిగినది. మద్రాసులో తంజావూరు, కుంబకోణము జిల్లాలలో చాల చోట్ల గండ్లుపడి చాల నష్టము సంభవించినది. ఇందుకు సంబంధించిన సమస్త వృత్తాంతములు పత్రికలలో ప్రకటితమైనవి. కావేరి డెల్టా ప్రాంతములో వరిపంటకు, అరటి తోటలకు తీవ్రమైన హాని కలిగినది. ఈ ప్రాంతములో రాత్రిపూట రైళ్ళ రాకపోకలు ఆపివేయబడినవి. ఇక్కడి పరిస్థితి యిట్లుండగా ఒరిస్సానుండి ఆందోళనకరమైన వార్తలు కొన్ని చేరినవి. హీరాకుడ్ జలాశయము నుండి నీరు వరదలై పొంగి పొరలివచ్చుచున్నదనియు, యిందువలన కటక్, పూరీ జిల్లాల్లోని డెల్టా ప్రాంతానికి ప్రమాదము గోచరించుచున్నదనియు తెలియుచున్నది. ఈ సంపాదకీయము ప్రకటిత మగువరకు యింకను యెటువంటి ఉపద్రవకరమైన వార్తలు వచ్చునో తెలియదు. ఒరిస్సా ముఖ్య మంత్రి గావించిన ప్రకటన ప్రకారము యీ డెల్టా ప్రాంతములో వరద ప్రమాదమును తొలగించుటకు మొదటి రోజు చేసిన ప్రయత్నాలు నిష్ఫలమైనవనియు, ప్రజలు ఆ ప్రాంతము నుండి వెళ్ళిపోవలెననియు తెలియజేయ బడినది. కావేరి మహానదుల ప్రళయతాండవము సాధ్యమైనంత త్వరగా ఆగిపోగలదని విశ్వసించుచున్నాము. ఈ ప్రాంతాలలోని ప్రజలకు ఆహారము మొదలైన కనీస అవసరాలను తీర్చుటకు గట్టి యేర్పాటులు జరుగగలవని ఆశించుచున్నాము. వరద బాధితులకు సకాలములో వైద్య సహాయము జరుగవలసియుండును. ఇండ్లు, ఆస్తి కొట్టుకొనిపోయి, పంటలు నష్టపడినవారికి కావలసిన సహాయము గూడ జరుగగలదని ఆశించుచున్నాము.

వరదలు యీసారి తొందరగా ప్రారంభమైనవని తోచుచున్నది. ఇంకను ఆషాఢ, శ్రావణ మాసాలు మిగిలియున్నవి. సెప్టెంబరునెల పూర్తియగువరకు దేశములో వరదల ప్రమాదము తొలగిపోయినదని చెప్పుటకు వీలులేదు. ఉత్తర దేశములోని నదులు యెక్కడ యెప్పుడు యేమి ఉపద్రవము కలిగించునో చెప్పుటకు వీలులేదు. కరాచి నుండి వచ్చిన యొక వార్త ప్రకారము సింధు నది ఉప్పొంగుచున్నట్లు తెలియుచున్నది. మొత్తముమీద వానకాలము పూర్తియగువరకు వరదలవిషయములో మిక్కిలి జాగ్రత్తగా, అప్రమత్తతతో నుండి ఆయా ప్రాంతాలలో యెటువంటిపరిస్థితినైనను యెదుర్కొనుటకు సిద్ధముగా నుండవలసి యుండును. వరదల ప్రమాదము గోచరించినప్పుడు, ఆ ప్రాంతము నుండి ప్రజలను తరలించుటకు కావలసిన సన్నాహములు సకాలములో చేయవలసి యుండును. ఆహారాది సదుపాయాలను కల్పించుటకు కావలసిన యేర్పాటులను తరుణము మించిపోక ముందుగానే చేయవలసి యుండును. వంతెనలు తెగిపోవు ప్రమాదాలు సంభవించు పరిస్థితిని నివారించుటను గూర్చి జాగ్రత్తతోన్ని కట్టుబాటులు చేయవలసి యుండును. గడచిన సంవత్సరాలలో కలిగిన అనుభవము దృష్ట్యా వరదల ప్రమాదము నుండి ప్రజలను రక్షించుటకు కావలసిన యేర్పాటులను అప్రమత్తతతో చేయవలసి యుండును.

గుజరాత్ కాంగ్రెసు విభేదాలు

చర్చల రంగం ఢిల్లీకి మార్పు

న్యూఢిల్లీ, జులై 11

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న తన పర్యటన ముగిసిన అనంతరం ఢిల్లీకి చేరారు. నిన్ననే ఆయన ప్రధాని నెహ్రూను కలిసి గుజరాత్ కాంగ్రెసు విభేదాల్ని చర్చించినట్లు తెలుస్తున్నది.

నిన్ననే గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ జీవరాజ్ మెహతా, హోంమంత్రి శ్రీ రసికలాల్ పరీఖ్‌లు విమానంలో ఢిల్లీచేరారు. కేంద్రఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి మిమ్ములను యీసారి ఎన్నికలకు పోటీ చేయవలదని సలహా ఇచ్చినమాటవాస్తవమేనా అని విలేఖరులు వారుబయలుదేరే ముందు ప్రశ్నించగా ఆ వార్తను తాను బలపరచదలచలేదు, ఖండించనూ తలచలేదని శ్రీ జీవరాజ్ అన్నారు.

పదేళ్ళ నిబంధనను తప్పక అమలుజరుపాలని బి. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఠాకూర్ భాయి దేశాయి, శ్రీ బల్వంతరాయ్ మెహతా, మిస్ మణిబెన్ పటేల్ గట్టిగా కోరారని తెలుస్తున్నది ఈ నిబంధనను కచ్చితంగా అమలు జరిపితే ప్రస్తుత గుజరాత్ మంత్రివర్గంలోగల14మంది మంత్రుల్లో ముఖ్యమంత్రి హోంమంత్రులతో సహా 9 మంది యీసారి పోటీచేసే వీలుండదు.

అణ్వస్త్ర నిషేధసమస్య

3-7వ సమావేశం

జెనీవా, జులై 11

అణ్వస్త్రాల నిషేధానికై మూడు రాజ్యాల ప్రతినిధులు సాగిస్తున్న సమావేశాల్లో 327వ సమావేశం నిన్న జరిగింది.

అణ్వస్త్ర నిషేధ సమస్యపట్ల పరస్పరం నిజాయితీతో పనిచేయడంలేదని రష్యా అమెరికాలు తిరిగి దుమ్మెత్తిపోసుకున్నాయి.

మెట్రిక్యులేట్ టీచర్ల బేసిక్ వేతనం

రు. 50 ఉండాలని చింతపల్లి సమితి టీచర్ల సమావేశంలో తీర్మానం

చింతపల్లి, జులై 11

రాష్ట్ర ఉపాధ్యాయసంఘ చింతపల్లి సమితి సర్వసభ్య సమావేశము చింతపల్లి సెకండరీపాఠశాలలో జులై 2వతేదీన శ్రీపి. నర్సురు ప్రసాదుఅధ్యక్షతన జరిగినది. ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై దీర్ఘముగా చర్చించిన పిదప ఈ దిగువ తీర్మానములు చేయబడినవి:

వేతనములు ప్రతి నెలా 1వ తేదీన ఇవ్వవలెను; 1958 నవంబరు 1 కి ముందు నియమించబడిన పేకమిటీస్కేళ్ళలో వేతనములు నిర్ణయింపబడిన వారికి ఇంక్రిమెంట్లుఇవ్వవలెను; మెట్రిక్యులేట్లకు 50 రూపాయలు మూల వేతనము 50-12) గ్రేడులో ఇవ్వవలెను; గ్రేడుతో నిమిత్తము లేకుండా ఏ గ్రేడ్‌లో పనిచేయుచున్నను రిటైర్‌మెంట్ డి. ఏ. ఇవ్వవలెను; పేపర్ సెంటర్ల హెడ్మాష్టర్లకు వర్తి. ఉ. అలవెన్సు ఇవ్వవలెను; రిప్రెంచ్ చేయబడి తిరిగి ప్రభుత్వ పాఠశాలలపై నియమించబడిన వాలంటరీ ఉపాధ్యాయులకు 30 రూపాయలు మూల వేతనము 30-45 గ్రేడ్‌లో ఇవ్వవలెను.

సామాజికఆస్తి వ్యక్తుల పరం కారాదు

అందుకు చట్టం తేవాలని ఛీఫ్‌జస్టిస్ అభిభాషణ

హైదరాబాద్, జులై 11

సామాజిక ఆస్తిని భుక్తము చేసుకొని దానిని అనుభవిస్తూ లాభాలు పొందే పద్ధతిని అరికట్టేందుకు ఒక శాసనం చేయవలసిన పరిస్థితి యేర్పడిందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి గత శనివారమునాడు యిక్కడ న్యాయకళాశాలలో చేసిన ప్రసంగములో పేర్కొన్నారు.

న్యాయకళాశాలలో గత శనివారమునాడు ముగిసిన క్రిమినల్ జుడీషియల్ అడ్మినిస్ట్రేషన్ సెమినార్‌లో పాల్గొన్న వారికి ఆయన వీడ్కోలు సందేశమిస్తూ చేసిన ప్రసంగములో ఇండియన్ పీనల్ కోడ్ వెలుగులోకి వచ్చి నూరేండ్లు దాటాయని దేశ ప్రజల సాంఘిక ఆర్థిక పరిస్థితులలో అనేక మార్పులు వచ్చాయని ఆ విధంగానే నేరాలు వాటికి విధించే శిక్షల తీరుతెన్నులలోకూడ మార్పులు రావటము జరిగిందన్నారు.

దేశాభ్యున్నతి పథకాల అమలుకై వెచ్చించబడే జాతీయ నిధులు ప్రజానిధులు వ్యక్తుల స్వార్థానికి వినియోగము కాకుండాను ప్రణాళిక పథకాల నిర్వహణలో దుబారా కాకుండాను పరిరక్షించేందుకు క్రిమినల్ న్యాయ చట్టము తోడ్పడాలని శ్రీ చంద్రారెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు. ఇంకా నేరాల విచారణ సందర్భంలో ఉత్పన్నమయ్యే సమస్యలను ప్రస్తావించారు.

ఇప్పుడు తయారవుతున్న న్యాయ చట్టాలు కొత్తనేరాలు జరగటానికి అవకాశమిస్తున్నాయని, వ్యక్తికి అన్ని విధాల రక్షణ కల్పించడానికి సమాజం పూనుకుంటే తాను నివసించే సంఘానికి సేవచేసే బాధ్యతకలిగి వుంటూడా వ్యక్తి అని ఆయన అన్నారు. శ్రీ చంద్రారెడ్డి యింకా తమ ప్రసంగములో క్రిమినల్ న్యాయచట్టములోని వివిధ అంశాలను సమీక్షించారు.

ప్రధాన న్యాయమూర్తి ప్రసంగానికి ముందు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎస్. రెడ్డి అతిథులకు స్వాగతము చెప్పారు. న్యా॥ శ్రీ పి. జగన్మోహన రెడ్డి వందన సమర్పణ చేశారు.

ఇండియన్ లా ఇన్‌స్టిట్యూట్ రిసెర్చిడైరెక్టరు డా॥ ఎ.టి.మార్కోస్ సెమినార్ చేసిన నిర్ణయాలను పేర్కొంటూ నివేదికను అందచేశారు.

ఈ సెమినార్‌ను గత నెల 28నుంచి యీనెల 8వరకు యూనివర్సిటీ ఇండియన్ లా ఇన్‌స్టిట్యూట్ నిర్వహించింది సెమినార్ కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ ప్రారంభించారు. దీనిలో ప్రతినిధులుగా దేశములోని జడ్జీలు, లాయర్లు లా కాలేజి అధ్యాపకులు దాదాపు 31 మంది పాల్గొన్నారు

గ్రోమికో - ఆర్. కె నెహ్రూ సమావేశం

మాస్కో, జులై 11

మంగోలియా రిపబ్లిక్ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనడానికి ఢిల్లీ నుండి ఉలాన్‌బాటర్‌కు వెళుతూ ఇక్కడ ఆగిన భారత విదేశ వ్యవహారాల శాఖ ఉన్నత కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నిన్న రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీగ్రోమికోను కలిశారు.

మేడ్చల్‌లో బేసిక్ ట్రైనింగ్ కళాశాల స్థాపనకై అభ్యర్థన

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ సొసైటి తీర్మానం

(ప్ర. వి.)

సికింద్రాబాద్, జులై 11

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ రిసర్చ్ సొసైటి ఆధ్వర్యమున జులై 9న హైదరాబాదుజిల్లా మెడ్చల్‌లో జరిగిన సభయందు తెలంగాణా ప్రాంతపు అవసరములను తీర్చుటకై ప్రత్యేక బేసిక్ ట్రైనింగ్ కాలేజి మెడ్చల్‌లో స్థాపించిన అనుగుణంగా ఉండగలదని తీర్మానింపబడినది. సభకు ఉస్మానియా విశ్వవిద్యాలయములో కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లెక్చరర్ శ్రీ సి యస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు. హైదరాబాదు నగరములో ప్రభుత్వ బి. యెడ్. కళాశాలలో ఉపన్యాసకులు, వివిధ ఉన్నత పాఠశాలలలోని ప్రాథమిక విద్య అధ్యాపకులు హాజరైనారు. తమ ప్రసంగాలలో ఉపన్యాసకులు పూర్వపు హైదరాబాద్ రాష్ట్రములో అట్టికళాశాల స్థాపన ఖిమ్మారులో చేయు యత్నములు విఫలమైనవనియు, అనారోగ్య వాతావరణము ఫైలేరియా మొదలగు వ్యాధులకు స్థానముగా ఉన్న ఖిమ్మారులో విషసర్పము కాటుచే ఒక ఉపాధ్యాయ విద్యార్థి మరణించడము, ఉపాధ్యాయుల కుటుంబములకు దవాఖాన సదుపాయము లేక కష్టాలు వాటిల్లడము, దొంగతనాలు, దోపిడి భయమువల్ల ఆ పాఠశాలలో ఎల్లప్పుడు అనిశ్చిత స్థితి ఉండడము, కూలిపోవుటకు సిద్ధముగ నున్న కట్టడ నిర్మాణములలో గడపడము అసాధ్యమని నిజామాబాదుకు కేంద్రము తరలించుటకు కొద్ది దినాల క్రితము విద్యాశాఖ చేసిన నిర్ణయము ప్రస్తావనకు తెచ్చారు.

ప్రభుత్వము చే నియమింపబడిన ప్రాతిపదిక విద్యాసంఘముచేసిన సిఫారసులను పరిశీలించుటకు రిసర్చ్ సొసైటి ఒక ఉపసంఘాన్ని నియమించింది. రిసర్చ్ సొసైటి బేసిక్ స్వరూపముగల నిర్బంధ ప్రాథమిక విద్యను జయప్రద మొనర్చుటకు సూచన లిస్తుంది. రిసర్చ్ సొసైటి గవర్నింగ్ కౌన్సిల్ ఎన్నికలు ఆగస్టు 20వ తేదీన వై. యం. సి. ఏ. నారాయణగూడాలో జరుగును.

సప్తమ ఎం. ఎడ్. పట్టభద్రుల సమ్మేళనం

రిసర్చ్ సొసైటి సమావేశానంతరము మెడ్చల్‌లో ఏడవ ఆంధ్రప్రదేశ్ ఎం. ఎడ్. ఉపాధ్యాయుల సమ్మేళనము ప్రాతిపదిక శిక్షణాలయపు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణారావు అధ్యక్షతను జరిగినది. కన్వెన్షన్ చేసిన ప్రథమ తీర్మానములో ఎం. ఎడ్. డిగ్రీని ఎం. ఏ. (ఎడ్యుకేషన్) డిగ్రీతో సమానముగా రాష్ట్రములోని విశ్వవిద్యాలయాలు పరిగణించాలని కోరింది. రెండవ తీర్మానములో మట్టిపర్వస్ హాయ్యర్ సెకండరీ పాఠశాలలలో ఎం. ఏ. లకు ప్రాధాన్యమిచ్చినట్లుగ ప్రాతిపదిక శిక్షణాలయములలో ఎం. ఎడ్. లను ప్రధానోపాధ్యాయులుగాను, ఉపాధ్యాయులుగాను విద్యాశాఖ నియమించవలెనని కోరింది. మూడవ తీర్మానములో ప్రభుత్వ సర్క్యులర్ ననుసరించి విద్యాశాఖలో పనిచేయు రెండవతరగతి గెజిటెడ్ ఉద్యోగులకు, అసిస్టెంట్ లెక్చరర్లకు మూడు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు సత్వరం మంజూరు చేయాలని తీర్మానించింది. ఆఖరు తీర్మానములో ఎం. ఎడ్. డిగ్రీ యోగ్యతలుగల వారికి ఫిలాసఫి, సైకాలజి, సోషియాలజి సబ్జక్టులలో ఎం. ఏ. పరీక్షకు కూర్చొనే అవకాశము యివ్వాలని విశ్వవిద్యాలయాలను కోరింది.

డ్రయివర్లు, క్లీనర్ల వేతనాలు

దేవరకొండ యూనియన్ సమావేశము అభ్యర్థన

దేవరకొండ, జులై 11

స్థానిక మోటార్ డ్రైవర్స్‌అండ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశము జరిగి వివిధ సమస్యలపై చర్చ అనంతరము ఈదిగువ తీర్మానములు చేయబడినవి:

డ్రైవర్‌కు నెల వేతనము 135 రూ. ఇవ్వాలి. బేటా రోజూ 5 రూ. ఇవ్వాలి; క్లీనర్‌కు నెలవేతనం 50 రు. బేటా రోజూ 4 రూ. ఇవ్వాలి; సంవత్సరమున కొకసారి 8మాసముల వేతనము బోనసు రూపములో ఇవ్వాలి.

క్రొత్త కార్యవర్గముకూడా ఎన్నుకోబడెను ఇందులో క్రియుతులు పి. మట్టయ్య (అధ్యక్షులు), అహ్మద్ మొహియొద్దీన్ (ఉపాధ్యక్షులు,) సుల్తాన్ అలీ(కార్యదర్శి), జహీరొద్దీన్ (సంయుక్త కార్యదర్శి), అబ్దుల్ గఫూర్(క్యాషియర్), ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

'నగరవాసుల చర్చాసమస్య'

సచివాలయనిర్మాణవ్యవహారంపై మరికొన్ని అనుకూల ప్రతికూల ప్రకటనలు

హైదరాబాద్, జులై 11

బేగంపేటలో సచివాలయ భవన నిర్మాణానికి వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ ఫ్రీడమ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ పి. లక్ష్మీదాస్ ఇలా ప్రకటిస్తున్నారు:

రాజధానీ నగర పౌరులకు స్థానిక రాజకీయ వర్గాలకు రాష్ట్రప్రభుత్వ సచివాలయ భవన నిర్మాణ సమస్య చర్చనీయాంశముగా యీ మధ్య రూపొందింది. సచివాలయభవనాలను మొదట బంజారాహిల్స్ ప్రాంతంలో నిర్మించాలని తరువాత ఎగ్జిబిషన్ ఆవరణలో యేర్పాటు చేయాలని అనంతరము బేగంపేటలో నెలకొల్పాలని ప్రతిపాదనలు చేయటము జరిగిందని వీటిని ఆధారము చేసుకొని ప్రజలు చేసిన సూచనలు కూడ వున్నవని చివరకు బేగంపేట ప్రాంతాన్ని యీ భవన నిర్మాణానికి ప్రభుత్వము నేటాయించటము జరిగింది.

విశేష ధనవ్యయంతో కూడుకొన్న ఈ భవనాలను బేగంపేటలో నిర్మించే కన్న హైదరాబాదు నగర కాంగ్రెసు చేసిన సూచన ప్రకారము ప్రస్తుతము ఆవి వున్నతావునే తూర్పువైపున అదనపుభవనాలనుగాని లేక ఇందుకై ఉపయోగిస్తున్న యిప్పటి భవనాలపై అంతస్థులనుగాని నిర్మించే పక్షములో ఎక్కువ డబ్బు వ్యయము కాకుండా పని జరగటానికి వీలుంటుంది. యీ యేర్పాటువల్ల యిటు నిర్బందికి అటు పనులమీద వచ్చే పరాయి గ్రామాల వారికి కొత్తగా వచ్చే యిబ్బందు లేమీ వుండబోవని నా విశ్వాసము. కొత్త స్థలంలోకట్టాలన్న అభిప్రాయంవుంటే ప్రభుత్వము ఎగ్జిబిషన్ ఆవరణలో ఈ నిర్మాణము జరిపించవచ్చునని యీ అంశాన్ని ప్రభుత్వం ఉన్నతస్థాయిలో పరిశీలించాలని నా ఆకాంక్ష.

సచివాలయ భవనాలను బేగంపేటలో నిర్మించకూడదని కొందరు వ్యక్తులు సంస్థలు లేవదీసిన పేచీలకు విలువ యివ్వకుండా యీ విషయములో తీసుకొన్న నిర్ణయాన్ని పాటించవలసిందని అనుకొన్నప్రకారం రాష్ట్రపతిచే బేగంపేటలో నిర్ణీత స్థలములో యీ భవనాలకు శంకుస్థాపన జరిపించవలసిందని మునిసిపల్ కార్పొరేటర్ శ్రీ జగదీశ్వర్ (సికింద్రాబాదు) ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

బేగంపేట అన్ని ప్రాంతాలవారికి అందుబాటులో వున్న ప్రదేశమేకాక అన్నివిధాల తగినంత ప్రత్యేకత కలిగి వున్న సుందర దృశ్యములతోకూడిన ప్రాంతమని ఆయన దానిలో పేర్కొన్నారు.

తటస్థదేశాల విదేశాంగ విధానాలపట్ల తొందరపాటు నిర్ణయం

కూడదని అమెరికన్‌లకు డీన్‌రస్క్ సలహా

వాషింగ్టన్, జులై 11

తటస్థ దేశాలుగా వ్యవహరిస్తున్న దేశాల విదేశాంగ విధానాలను గురించి నిర్ణయాలు తీసుకోనేముందు అమెరికన్‌లు తొందర పడరాదని అమెరికా స్టేట్ సెక్రెటరీ డీన్‌రస్క్ నిన్నప్రకటించాడు.

మామూలు పద్ధతి ప్రకారం అమెరికా తన మిత్రరాజ్యాలకు ప్రత్యేక గౌరవం ఇస్తుంది కూడా డీన్‌రస్క్ అన్నాడు. (నేడే అమెరికాలో పాకిస్థాన్ అధ్యక్షుని అధికార పర్యటన ప్రారంభమౌతున్నది) అయితేఒప్పందాలలో మాత్రం ఉభయదేశాల భద్రతకు పూనుకోడంవరకే ఉంటుందిగాని యీప్రత్యేక గౌరవకల్పన విషయం ఉండదని కూడా డీన్‌రస్క్ తెలిపాడు.

మిత్రరాజ్యాలకన్న తటస్థ రాజ్యాలకే అమెరికా ఎక్కువవిలువయిస్తున్నదంటూ పాకిస్థాన్ చేసిన ఫిర్యాదుపై వ్యాఖ్యానించాల్సిందిగా గత రాత్రి నేషనల్ ప్రెస్ క్లబ్‌లో డీన్‌రస్క్‌ను కోరగా ఆయన పైఅభిప్రాయాలు వెల్లడించాడు 40 మిత్రరాజ్యాలుండి, మరో 10 తటస్థ రాజ్యాల స్నేహము కలిగి ఉన్న దేశానికి యిదొక గడ్డు విషయమేనని ఆతడన్నాడు.

బావాజీమాన్యంలో సంజీవయ్య నగర్

(స్వ. వి)

గుంటూరు, జులై 11

గుంటూరు నగరంలో ఇప్పటికి దాదాపు 30 సంవత్సరాల నుండి సుమారు 300 కుటుంబాలవారు మున్సిపల్ కబేళాకు వెనుకగా గల ఖాళీస్థలంలో రోడ్ల అంచుల మీద నివాసం చేస్తున్నారు. వానాకాలంలో వర్షపు నీరు పీరి గుడిసెలలోనికి ప్రవహిస్తుండటం వలన కబేళా నుండి మురికి నీరు, పెంట నీరు, ప్రక్కనే ప్రవహిస్తుండటంవలన, ఈ కుటుంబాలవారు అంటు జాడ్యాలకు గురి అవుతున్నారు. ఈ పరిస్థితులనుండి బయటపడటానికిగాను ప్రత్యేక స్థలవసతిని ఉచితంగా నిప్పించుమని గత 9 ఏండ్లుగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆయా జిల్లా కలెక్టర్లకు, మున్సిపాల్టికి ఈ ప్రజలు దరఖాస్తులను పెట్టుకొన్నారు. బావాజీ మాన్యం అనిపిలువబడే 23 ఎకరాల భూమి విషయం గూర్చి ఈ సందర్భంలో వారు అధికారులకు తెలియజేశారు, వెనుక గవర్నరుగా ఉన్న శ్రీ త్రివేదిగారికి, అడపాతడపా వస్తున్న మంత్రులకు ఈ కుటుంబాలవారు, ఈ భూమి నిప్పించవలసిందని కోరుతూ అభ్యర్థించారు. అంతేగాక, మున్సిపాల్టీ గూడా పీరికి స్థలవసతి చూపించాలని వెనుక ఎన్నడో తీర్మానించింది. కాని, నేటి వరకు ఏమీ ఫలితాలు కనపడలేదు.

కాగా పది రోజుల క్రిందట, శాంతిప్రాంతాన్ని ఆక్రమించనున్నట్లుగా, ఈ కుటుంబీకులు జిల్లా కలెక్టరుకు, పోలీసు సుపరింటెండెంటుకు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రికి తెలియజేసినట్లు, ఈ పారిజన కుటుంబాల తరఫున పనిచేస్తున్న శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య (రాష్ట్ర సోషలిస్టు పార్టీ అధ్యక్షులు) మా విలేఖరితో మాట్లాడుతూ అన్నారు. అంతేగాక, గత నెల 23 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడకు వచ్చిన సందర్భములో ఈ హరిజన కుటుంబాలవారు, వారిని కలుసుకొని, ఉన్న విషయాన్ని వారికి తెలియజేశారు.

ఈ నెల 6 వ తేదీ మధ్యాహ్నము సుమారు వెయ్యిమంది పురవీధులగుండా ఊరేగి, సాయంకాలం ఈ బావాజీ మాన్యం భూములను ఆక్రమించి, అచ్చట గుడిసెలు వేసికొన్నారు. సూతనముగా ఏర్పడిన ఈ హరిజనవాడకు, సంజీవయ్య నగర్ అని నామకరణము గావించారు. జండా ప్రతిష్ఠాపన గావించారు.

ఈ కాలనీకి కావలసిన రోడ్లు ఇత్యాది వసతుల ఏర్పాటు దృష్ట్యా ప్లాను ఒకటి వేయించి ఇప్పించవలసిందిగా మున్సిపల్ కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరును కోరనున్నారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ సలహా సంఘంలో సభ్యులుగా చేయబడిన గుంటూరు జిల్లా లారీ ఓనర్ల సంఘాధ్యక్షులు శ్రీ ఎ. తిరుపతయ్యను సన్మానిస్తూ భారత వాణిజ్య మండలి భవనంలో శ్రీ చావలి సూర్యనారాయణ అధ్యక్షతన అభినందన సభ జరిగింది.

కాశ్మీర్ భద్రతకు కేంద్ర హోంమంత్రి హామీ

శ్రీనగర్, జులై 11

"ఎవరెన్ని ఛాలెంజీలు చేసినా ఎన్ని బెదిరింపు ప్రకటనలు కావించినా కాశ్మీర్‌లోయప్రశాంత సౌందర్యాన్ని భగ్నపరచజాలరు" అని భారత హోం మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నిన్న యిక్కడ అన్నారు.

బెదిరింపులకు ఛాలెంజీలకు భయపడేదిలేదు. కాశ్మీర్ సరిహద్దుల రక్షణకు యావద్భారతదేశమూపకమైనిలుస్తుందని శ్రీ శాస్త్రి హామీ యిచ్చారు.

కాశ్మీర్ సమస్యపైపాకిస్తాన్ తిరిగి దుష్ప్రచార

రైతులకు జూలై నెల సూచనలు

జూలై నెల ఆవగానే వనమహోత్సవం జ్ఞాపకమొస్తుంది. మన దేశంలో దేశ వ్యాప్తంగా నిర్వహింపబడే ఉత్సవాలలో రైతులకు ముఖ్యంగా సంబంధించినది వనమహోత్సవం. తొలకరి వానలకు ఉష్ణోగ్రత తగ్గి, భూమిపై పచ్చని పచ్చిక మొలుస్తూ వుంటుంది. పండ్లచెట్లను, కూరగాయ మొక్కలను వేయవలసిన సమయమిది.

వరిపైరు

వరిశాట్ల సమయమున వేయుటకు యారియా మంచి ఎరువు. ఇది తెల్లని కణములుగల ఘాటైన ఎరువు. ఆమోనియం సల్ఫేటులోకంటె ఇందులో రెండు రెట్ల నత్రజని వున్నది. కనుక దీనిని తక్కువనేసినా చాలు. ఇది నీటిలో పూర్తిగా కరిగిపోతుంది. తేమను బాగా పీల్చుకుంటుంది. భూమిలోవేసిన వారంరోజులలోగే మొక్కలకు అందుతుంది. దీనిని వేసిన వెంటనే ఎక్కువ నీరు పెట్టడం మంచిది కాదు. పై నీరు తీసివేసిన తరువాత యారియావేయాలి. దీనిని వరిపైరుకు వరుసల మధ్యవేసి వీడరుతోగాని, కలుపుతీయు మనుష్యులచే తొక్కించిగాని మొక్కల వేళ్ళదగ్గిర నేలలోకి చొచ్చునట్లు చేయాలి. యారియాను మొక్కలపై వేయకూడదు.

తెనుళ్ళకు తట్టకొనగలిగే వరి వంగడములను వేయని పక్షంలో క్రిమి సంహారక ద్రవ్యములను వినియోగించి తెనుళ్ళను అరికట్టాలి. అగ్గితెగులువల్ల ఆకులపై మచ్చలుపడి యెండిపోతూ వుంటే బోర్డో మిశ్రమమును వ్యవసాయశాఖ డిపోనుండి సంపాదించి పిచికారీ చెయ్యాలి.

కొన్నిచోట్ల వరిమళ్ళలో నాచు విస్తారంగా పట్టడం కద్దు. అట్టి నేలలో చేను బొత్తిగా దగ్గరారి పంట తగ్గిపోతుంది. దీనికి నాట్లు అయిన తరువాత సుసరాలు అను మందును పిచికారీ కొట్టితే నాచు వెంటనే తగ్గిపోతుంది.

ఇటీవల తంజావూరు జిల్లాలో వ్యవసాయ క్షేత్రంలో జరుపబడిన ప్రయోగములను వరి చేలకు ఎకరానికి 5000 పౌనుల పచ్చి రొట్ట తొక్కి దానిపై 30 పౌనుల ఫాస్ఫోరిక్ ఆసిడ్ (అనగా సూపర్ ఫాస్ఫేటు), 30 పౌనుల నత్రజని (అమ్మోనియం సల్ఫేట్) లభింపజేసినట్లయితే ఎకరమునకు దాదాపు 600 పౌనుల పంట అదనముగా పండగలదని తెలియవచ్చింది.

జొన్న చేల అరిష్టములు

తొలకరిని వేసిన జొన్నకు తరచు చారతెగులు పడుతూవుంటుంది. ఇది పట్టిన మొక్కల ఆకులు పాలిపోయి నాటిపై చారలేర్పడుతవి. ఆ చారలను బట్టి ఆకులు చీలిపోతాయి. దీనికి పంట మార్పిడియే ఉత్తమ పద్ధతి. మరొక ప్రతీకారము లేదు.

జొన్నపిండి పురుగు లేత ఆకులపై పోసులుగా పట్టి వాటి రసమును పీల్చివేయడంచేత అవి వాలిపోయి పట్లవుతాయి. అట్టి మొక్కలను పీకి పారెయ్యాలి. ఈ పురుగును బి.హెచ్. సి. 5 శాతం పొడి చల్లి నివారించవచ్చు.

ఆకులకు తవిటి పురుగు విస్తారంగా పట్టితే అవి ఎర్రబడి, చేను నీరసించి పోతూవుంటుంది. దీనికి గంధకపు పొడి ఒక వంతు, రోడ్డు దుమ్ము నాలుగు వంతులు కలిపి చల్లాలి.

లేత చేలకు నేల మిడుతలు హాని చేయవచ్చు. వీటిని వలలతో పట్టవచ్చు, లేదా బి.హెచ్.సి. 10 శాతం పొడిని ఎకరాకు 15-20 పౌనుల చొప్పున చల్లాన చల్లాలి.

కాండమును తొలుచు పురుగు కన్పిస్తే ఎండ్రిన్ ఒక ఔన్సుమందును, నాలుగు గ్యాలనుల నీటిలో కలిపి చిమ్మాలి. ఎకరాకు ఒక పౌను మందు చాలు.

రాగి పైరు చీడలు

రాగి నారు మళ్ళలోను, చేలో మొక్కలు నాటిన తరువాతను గులాబీ వర్ణపు పీక పురుగు కాండమును తొలుచుతున్నట్లయితే, డి.డి.టి. 0.16 శాతం మందును కాండోవిట్‌తో కలిపి పిచికారీ చెయ్యాలి.

నారు మళ్ళలో తెల్లపీక పురుగు కాండపు క్రింది భాగమును తొలుచుతూ వుంటే, మళ్ళలో దీపపు పెట్టి ఆ పురుగును చంపాలి.

ఆకుతిను పురుగు, ముఖ్యంగా నారు మళ్ళలో ఆకులను కొరికి వేస్తూ వుంటుంది. ఈ చీడను బి. హెచ్. సి. 10 గాని డి. డి. టి 10 శాతం మందు పొడినిగాని చల్లి నివారించవచ్చు. ఎకరాకు 20 పౌనుల బి. హెచ్. సి. పొడి చాలు.

చెరుకుపైరుకు ఎరువు

చెరుకుపైరుకు పొటాష్, భాస్వరము, నత్రజని కావాలి. నత్రజనిని ఎకరాకు 100-150 పౌనులు పైరు కాండచేము పెరిగిన తరువాత వేయాలి. అంతకంటె ఎక్కువవేస్తే చెరుకు రసంలో తీపి తగ్గుతుంది. ఆ నత్రజనిని కూడా రెండు దఫాలుగా వేయాలి. మొదటి డోను ఇదివరకే వేసివుంటారు. రెండవ డోను ఈ నెలలో వేయాలి. ఏమైనా పైరుపెట్టిన 120 రోజులలోపల వేయవచ్చు. అంతకంటె ఆలస్యంగావేస్తే చెరుకుతీపి తగ్గిపోతుంది. ఇందుకై అమోనియం సల్ఫేటు పేరుసెనగ పిండి మిశ్రమం చేసి వెయ్యాలి. నీటివసతి తక్కువగా వుంటే ఎక్కువగా పేరుసెనగ పిండి, తెలకపిండి వేయాలి. సరియైన నీటి వసతి వున్నట్లయితే అమోనియం సల్ఫేటువేయడం మంచిది. వీటిని మొక్కల మొదట నాలుగైదు అంగుళముల లోతుగల గుంటలలోవేసి మట్టి కప్పాలి. మొక్కల మొదళ్ళలో చల్లకూడదు.

మిరపనారు

మిరపనారు వేయడానికి దుక్కి నాణాలలో ఆమ్మే విత్తులు ఉపయోగించకూడదు. పోయిన సంవత్సరపు పంటనుండి జాగ్రత్తచేసిన కాయల నుండి తీసిన విత్తులను వాడాలి. వాటిని మడిలో చల్లుటకు ముందు కొంచెం కిరసనాయిలుతో చెయ్యి తడి చేసుకొని విత్తులను చేతులతో బాగా రాచాలి. ఇందువల్ల చీమలు మడిలో వేసిన విత్తులను తీసుకపోవు. విత్తులను బూడిదలో కలిపి కూడా చల్లవచ్చు. ఆ పిమ్మట మడిలో మట్టిని చేతితో సమంచేసి అరిచేతితో అదిమి జారీడబ్బాతో నీరుపొయ్యాలి. మడిపై ఈతఆకులు పేర్చి నీరుచల్లవచ్చు.

మిరపనారు మళ్ళలో నారు చచ్చిపోతూవుంటే ఒకశాతం బోర్డోమిశ్రమం, లేదా 1న్నర శాతం పెరిశాక్సు వాడాలి.

నారుకుళ్లు తెగులువల్ల చిన్న మొక్కలు వాడి చచ్చిపోతాయి. ఇందుకు బోర్డో మిశ్రమం లేక పెరిశాక్సులేదా ఫంగిశావర్‌ను ఒక పౌను మందును 40 గ్యాలనుల నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలి.

మొక్కలనుతీసి చేలలో నాటు నప్పుడు ఏరోజు పీకినవి ఆరోజే నాటాలి.

వేరు సెనగ

వేరుసెనగ పైరుకు దుక్కిలోనే మిశ్రమ ఎరువులు వేయజాలకపోయినట్లయితే విత్తిన మూడు నాలుగు వారాలలో ఆ ఎరువులువేసి మట్టిని కుళ్ళగించాలి. మిశ్రమ ఎరువులనగా- అమోనియం సల్ఫేటు 50 పౌనులు, సూపర్ ఫాస్ఫేటు 112 పౌనులు, మూరియేట్ పొటాష్ 56 పౌనులు. వీటిని మెట్టపైరుకు వేయునప్పుడు సరిపడునంత వర్షం కురిసే ప్రాంతాలలోనే వెయ్యాలి.

వర్షాలు వెనుకబట్టిన మెట్టపైరుకు తరచు పైపాటు చేస్తూవుండాలి.

వేరుసెనగకు ఎర్రకంబలి పురుగు కన్పిస్తే బి.హెచ్.సి. 10 శాతము పొడి మందును ఎకరాకు 20 పౌనులు చల్లాలి.

ఆకు చుట్ట పురుగుకు డి.డి.టి. 5 శాతం పొడి చల్లాలి.

ఎర్ర కంబలి పురుగులు పెద్దవై ఎక్కువ నష్టం కలిగిస్తూవుంటే, ఒక ఔన్సు ఎండ్రిన్ ద్రావకమును 4 గ్యాలనుల నీళ్ళతో కలిసి చల్లాలి.

పేనుకు హెచ్.ఇ.టి.పి. ద్రావకం ఒక ఔన్సును 6 గ్యాలనుల నీళ్ళతో కలిపి చల్లాలి.

ఆకుమచ్చ తెగులుకు ఒక శాతము బోర్డో మిశ్రమాన్ని స్ప్రేయర్‌తో పిచికారీ చెయ్యాలి

పొగ చేలకు ఎరువు

నల్ల నేలల్లో పొగ నారుమళ్ళు కట్టుటకై జూలైలో ఎకరానికి 100 బండ్ల ఇనుక చేర్చడం మంచిది. దీనివల్ల మురుగు నీరు త్వరగా వెళ్లిపోయి. నేల గాలి పోనుకుడటుంది. ఆతరువాత ఎకరానికి 10బండ్ల పశువుల పెంట వేసి బాగా దున్నాలి.

వచ్చి ఎరువు పైరు వేయని తోటలలో ఆదను దొరికినపుడెల్ల దుక్కి దున్నుతూ వుండాలి.

పొగాకు వేసే నేలలో ఆకు పెంట హెచ్చుగా వుండటం అవసరం. దాని వల్ల తేమ నిలవ వుండి పైరుకు పోషక పదార్థాలు అందగలవు. అంతే ఆకు పెంటలో నత్రజని ఎక్కువగా వుండకూడదు. ఉంటే, బ్యారన్ క్యూరింగుకు పనికిరాని కారు ఆకు దిగుతుంది. తొలకరిలో మొక్కజొన్న విత్తనాలు చల్లి, సెప్టెంబరులో మొక్కజొన్న పైరును పడగొట్టి దున్నివేయవచ్చు. ఈ రొట్ట వలన నేలకు ఆకు పెంట లభిస్తుంది. అందులో నత్రజని ఎక్కువగా వుండదు.

కొబ్బరి తోటలు

కొబ్బరి మొక్కలు నాటిన తొలి దశలో కొంచెంగా అమోనియం సల్ఫేట్ వేస్తే అవి త్వరగా పెరుగుతాయి. ఏడాది మొక్కలకు పావు పౌను చాలు.

జులైలో కొబ్బరి తోటలలో కర్రపెండలం ముక్కలు నాటవచ్చు. ఆ ముక్కలు మొలిచి కాలుగైదు ఆకులు వేయగానే మళ్ళలో జూడిద చల్లి, దానిపై మట్టి కప్పాలి. లెండ, పంగ మొదలగు కూరగాయ మొక్కలు కూడా వేయవచ్చు.

వర్ష ఋతువులో కోయబడ్డ కొబ్బరికాయలను కురిడీలుగా చేయడం కష్టం కాబట్టి, వాటిని అలాగే తక్కువ ధరకు అమ్మివేస్తూవుంటారు. కాని వాటినికూడా కురిడీలుగా చేసే వీలుంది. కోసిన కాయలను ఆటుకల మీద పేర్చిపెట్టి క్రిందినుంచి పొగ బెట్టాలి. అప్పుడు వాటిలోని కురిడీలు చిప్పనుండి వేరై పూపితే కదలాడుతాయి. ఈ కురిడీలకు ఉత్తరదేశపు మార్కెట్లలో మంచి గిరాకీ ఉంది.

పచ్చిఆకు ఎరువు

పొలానికి పచ్చి ఆకు ఎరువు మిక్కిలి ఉపయోగకరమని మీకు తెలుసుగదా. ఇందుకై చేనిగట్లపైన ఇతర తావుల ఈ నెలలో కానుగ చెట్లు నాటవచ్చు. అది వీలుకాని పక్షంలో గ్లిరిసీడియా (మాదే) పొదలను పెంచినట్లయితే నాటిన రెండవ యేటినుండి పచ్చిరొట్ట లభిస్తుంది. బాగా పెరిగిన మాదేచెట్టు నుంచి ఏడాదికి 250 పౌనుల వరకు పచ్చి ఆకు లభిస్తుంది. మాదేవిత్తులు మీ ప్రాంతం గ్రామసేవకుని వద్దనుండి పొందవచ్చు.

పశువులకు కురమ జ్వరం

పశువులు వానలో తడిసి గాలిలో వుండటంవల్ల తగిలే సామాన్య జ్వరమును కురమ జ్వరమని అంటారు. టెంపరేచర్ 106 డిగ్రీలవరకు వుండవచ్చు. దీనికి మొదట 20 తులముల భేది ఉప్పును 2 తులముల సూరేకారమును ఒక శేరు నీటిలో కలిపి యివ్వాలి. ఆ తరువాత అర్ధశేరు నీటిలో 2 తులముల ఉప్పును అరతులం సూరేకారమును కలిపి రోజుకు రెండుసార్లు చొప్పున ఇవ్వాలి. జ్వరం తగ్గిన తరువాత నాలుగైదు రోజుల వరకు రోజుకొకసారి నేలవేముపొడి 2 తులములు, శొంఠిపొడి 1 తులం, అన్న భేది పొడుం పావుతులం - వీటిని తవ్వెడు నూకల జావతో ఇస్తూ పోవాలి.

... ...

పశువులకు ఈగలు పట్టి రక్తంపీల్చుతూ వుంటే బి. హెచ్. సి. 5 శాతం పొడిని నీళ్లలో కలిపి రాయాలి.

గోమార్లు, జోరీగలు, తుండీగలు రక్తం పీల్చుతూ వుంటాయి. గోమార్లకు గెమాక్సిన్ డి.0 025 మందును పశువుకొక ఔన్సుచొప్పున పిండిగా కలిపి సెంట్రుకలకు ఎదురుగాపూయాలి. జోరీగలకు తుండీగలకు అదేమందును పొడిగా పశువుపంటిమీద చల్లాలి.

గోమారి పిడుదులు పశువులకుపట్టి రక్తంపీల్చుతూవుంటే బి. హెచ్. సి. 5 శాతం మందును పశువుకొక ఔన్సు చొప్పున శరీరానికి పట్టించాలి.

(ఐ. సి. ఎ. ఆర్)

ఆగ్నేయాసియా ఆర్థికాభ్యున్నతికి సహకార కృషి

ఈనెల మొదటి తేదీ "కొలంబో ప్రణాళిక దినోత్సవం"గా పరిగణింపబడింది. దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలలో ధన ప్రణాళిక ప్రకారం సహకార పద్ధతిలో పది సంవత్సరాలు కృషి జరిగినది. కనుక ప్రణాళికలో పాల్గొంటున్న దేశాలు జూలై మొదటి తేదీన ఉత్సవాన్ని జరుపుకున్నవి.

పది సంవత్సరాలకు పూర్వం అంటే 1951 జూలై మొదటి తేదీన కామన్వెల్తు దేశాలూ ఇంకా కొన్ని ఇతర దేశాలూ రూపొందించిన అభ్యున్నతి కార్యక్రమాలు ఈ పది సంవత్సరాలలో అమలు జరిగినది. కొలంబో ప్రణాళిక వ్యవస్థాపక సభ్యత్వదేశాలు ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, భారత దేశం, న్యూజిలెండ్, పాకిస్తాన్ ఆధీన ప్రాంతాలైన మలయా, బోర్నియోలతో యునైటెడ్ కింగ్డమ్ ఆటు తరువాత చేరిన పది దేశాలు - కంబోడియా, లావోస్, వియత్నామ్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు బర్మా, నేపాల్, ఇండోనీషియా, జపాన్, ఫిలిప్పీన్లు, తాయిలెండ్.

సమాలోచనలూ, సాంకేతిక సహాయంద్వారా దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలలోని ప్రజల స్థితిగతులను బాగుచేసే కృషిలో సహకరించడం కొలంబో ప్రణాళిక లక్ష్యం.

తమ తమ అభ్యున్నతి ప్రణాళికలను అమలుజరిపే బాధ్యతను కొలంబో ప్రణాళికలో సభ్యత్వంగల దేశములన్నీ ఏ దేశానికి ఆ దేశం విడివిడిగా స్వీకరించుతవి. సంవత్సరానికొకసారి ఈ దేశములన్నీ సలహా సంఘంగా సమావేశమై అంతవరకూ జరిగిన అభ్యున్నతి కృషిని సమీక్షించి సమస్యలను చర్చించడం జరుగుతుంది. ఈ సంఘమునకు కేంద్రనిధి అనేది కానీ కేంద్ర కార్యాలయము కానీ లేవు. ఆర్థిక సహాయమూ, సాంకేతిక సహాయమూ ఇవ్వగల దేశాలు ఇస్తవి. తీసుకునే దేశాలకూ, ఇచ్చే దేశాలనూ మధ్య ఏర్పాట్లు జరుగునవి.

కొలంబోలో "కొలంబో ప్రణాళిక బ్యూరో" అనే చిన్న కార్యాలయం ఉన్నది. 25 గురు పని చేస్తున్నారు. వారి సాలుసరి ఖర్చు పౌ. 37,000- పెట్టుబడి, సాంకేతిక సహాయం వివరముల పత్రాలు ఆ కార్యాలయంలో ఉంటయ్- ప్రణాళిక ప్రచారం నిర్వహించుతూంటుంది ఆ కార్యాలయం.

విదేశాల సహాయం:— దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియా దేశాలలో 1950 లో పరిస్థితులు చాలా బాధాకరముగా ఉన్నవి. ప్రజల జీవన వ్యయం అసలే తక్కువ. కనీసము మేరకైనా వారి జీవన ప్రమాణాన్ని నిలబెట్టాలి. పాలుకు ఒక కోటి చొప్పున పెరిగే జనాభా సంగతి దృష్టిలో పెట్టుకుని ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించుకునే కార్యక్రమాలలో ఆ దేశాలన్నీ సతమతమవుతున్నాయ్. అయితే ఈ పనిలో చాలాభాగము స్వయం కృషిగానే జరుగవలసిఉన్నదని అన్ని దేశములూ గుర్తించినవి. ఇతర ప్రాంతములలోని దేశాలు యీ పది సంవత్సరాలలో అందజేసిన సహాయము కొలంబో ప్రణాళిక దేశాలకు- ఆగ్నేయాసియా దేశాలకు ఉత్సాహమే కలిగించినది.

పెట్టుబడి:— సహాయం ఏదోవిధముగా జరుగుతున్నదీ? మొదటి దిపెట్టుబడి- ఇందులో గ్రాంట్లూ, సహాయం' అప్పులూ, వరచతి ఉంటవి. యంత్రములూ, గోధుమలూ, పిండి వంటి అవసర పదార్థాలనూ దిగుమతి చేసుకోడానికి యీయా డబ్బును వినియోగించుకోవచ్చు.

సాంకేతిక సహాయం మూడు విధాలు. సహాయపడే దేశం సహాయము తీసుకునే దేశం తాలూకు అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం ఒక పద్ధతి. అభ్యున్నత పథకాలను అమలుజరపడంలో సహాయపడేందుకు నిపుణులను పంపించడం రెండవ పద్ధతి. పరికరములను సప్లయి చేయడం మూడవ పద్ధతి.

కొలంబో ప్రణాళిక ప్రాంత దేశాలకు 1950-1960 మధ్య కాలంలో పెట్టుబడిగా యిచ్చిన సహాయము పౌ. 280 కోట్లు దాటినవి. ఇది కాక, అంతర్జాతీయ బ్యాంకు ఇంకో పౌ. 34,00,00,000 యీ దేశాలకు ఇచ్చినది. అప్పుగా ఆ మొత్తము "కొలంబో ప్రణాళిక సహాయంలో" చేరదు. సాంకేతిక సహాయంగా 1950-1960 మధ్యకాలంలో యీ దేశాలకు రక్షించిన మొత్తము పౌ. 4,60,00,000. ఇందులో 1,729 మంది నిపుణుల ఖర్చు, 15,116మందికి శిక్షణ ఖర్చు, పరికరముల సప్లయి ఖర్చు పౌ. 99,00,000 కూడా ఉన్నది.

ఇంతవరకూ జరిగినకృషి:- ఆగ్నేయ ఆసియాలోని చాలా దేశాలలో 1951-61 మధ్యకాలంలో భావి భాగ్యోదయానికి ప్రాతిపదికగా పెట్టుబడి కార్యక్రమాలు విస్తృతంగా జరిగినవి. చాలా అభ్యున్నతి కార్యక్రమాలు ప్రారంభమైనవి.

పది సంవత్సరాలు ఏమంత ఎక్కువ వ్యవధి కాకపోవచ్చు. ఎగుమతుల ద్వారా విదేశీ ద్రవ్యం సముపార్జించడంలో చాలా ఒడుదుడుకులు వచ్చి ఉండవచ్చు. అయినా కొలంబో ప్రణాళిక అమలు జరిగిన దేశాలలో ప్రశంసనీయమైన అభ్యున్నతియే జరిగినది. ఐక్యరాజ్య సమితి తాలూకు ఆసియా దూరప్రాచ్య దేశాల సంఘం ప్రకటించిన వివరముల ప్రకారము వ్యవసాయోత్పత్తులు నూటికి 21 వంతులూ, పరిశ్రమలలో ఉత్పత్తి నూటికి 124 వంతులూ, 1-52_53మధ్య కాలంలో యీ దేశాలలో పెరిగినది. విద్యుచ్ఛక్తి రెట్టింపు పెరిగినది. ఎగుమతులు నూటికి 55 వంతులు పెరిగినవి.

కొలంబో ప్రణాళిక సహాయంతో జరిగిన పెద్ద పనులలో కొన్ని:- భారత దేశంలో దుర్గాపూర్ ఉక్కు కర్మాగారము (యూనైటెడ్ కింగ్డమ్ సహాయంతో); పాకిస్తాన్‌లో వార్సాక్ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు (కెనడా సహాయపడినది); సింగపూర్ పాలీటెక్నిక్ (ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలెండ్ సహాయపడినవి); శ్రీలంకలో మట్యాల్ ప్రాజెక్టు (కెనడా సహాయంతో); తాయిలెండ్‌లో "ఫ్రెండ్‌షిప్ హైవే"(అమెరికా సహాయంతో); నేపాల్‌లో త్రిభువన్ రాజ్‌పథ్ (భారతదేశం సహాయంతో); ఇండోనీషియాలో 300 డీసెల్ బస్సులను ఏర్పాటుచేసే పథకము (ఆస్ట్రేలియా సహాయంతో); కంబోడియాలో రైల్వే అప్రెంటీస్ నూల్ పథకం (న్యూజీలెండ్ సహాయంతో); భారతదేశంలో కెనడా-ఇండియా న్యూక్లియర్ రియాక్టర్ పథకం (కెనడా సహాయముతో).

నేటి డిటెక్టివ్ సాహిత్యం

"భావ"

తెలుగు సాహిత్యం "నేయవడగలు" విప్పింది. నాగేంద్రుని ఫణములలో మణులూ ఉంటాయి; గరళమూ వుంటుంది. అన్నిటేళల ఆ మణులు దొరుకవు. జాగ్రత్తగా సేకరించుకోవాలి. అలాగే సాహిత్య విషయం కూడా. వైవిధ్యం పెరిగిన కొలది మంచిచెడ్డలనేవి హెచ్చుతుంటాయి. విచక్షణతో పరిశీలించకపోతే కాలకూట విషజ్వాలలో ఊక్కిరిబిక్కిరి అయిపోతే తప్పదు. మనిషికి ఆత్మ పరిశోధన ఏవిధంగా అవసరమో, సంఘానికి దర్పణమైన సాహితీ పరిశీలనకూడా సమాజవ్యవస్థకి అవసరమే.

ఆధునిక యుగంలో తెలుగుసాహిత్యంలో ఎన్నో పోకడలు వచ్చాయి. కొన్ని జనబాహుళ్యాన్ని ఆకర్షించాయి. కొన్ని జనాకర్షణ పొందలేకపోయాయి. అంతమాత్రంచేత అవి గొప్పవనికాని, ఇవి కావని కాని కాదు. ఈ విధంగా జనులలో విశేషంగా చలుకుబడి సంపాదించుకున్నది డిటెక్టివ్ సాహిత్యం. అంత ప్రజాకర్షణ పొందిందికాబట్టే దీన్ని గురించి కొంత సమీక్ష చెయ్యడం అవసరం.

గత దశాబ్దిలో తెలుగు కథానిక విశేష ప్రచారంలోకి వచ్చింది. దాని చెంబడినే ఈ డిటెక్టివ్ సాహిత్యం కూడా అవతరించింది. ఈనాడు యీ విధమైన పుస్తకాలు వేనకువేలు వస్తున్నాయి. సంవత్సరానికి కొన్ని వేల పుస్తకాలు తయారు అవుతున్నాయి. నేటి కొత్త రచయితలేకాక పాతవారుకూడా యీ రచనలకి పూనుకుంటున్నారు. ప్రజలలో దీనికి బ్రహ్మాండమైన చలుకుబడి ఏర్పడింది. ఎవరి చేతిలో చూసినా ఈ పుస్తకాలే.

రైలుస్టేషనుల మొదలు, ఓరియంటల్ బుక్‌షాపులవరకు వీటికి ప్రచారము జరుగుతోంది. ఇది సంతోషించవలసిన విషయమే. అయితే ఇంతగా పెరుగుతున్న యీ సాహిత్యంలో ఎంత విలువవున్నదన్నది గమనించాలి.

పై దృష్టితో కనుక పరిశీలిస్తే నేటి డిటెక్టివ్ పుస్తకాలు మరబియ్యంలాంటివి అని చెప్పవలసి వస్తుంది. నిగనిగలాడుతు తెల్లగానే వుంటాయి మరబియ్యం. కాని అవసరమైన విటమినులు ఒక్కటేలోపం. అలాగే వినోదానికయితే ఈ పుస్తకాలు బాగానే వుండొచ్చు. కాని సాహిత్య దృష్ట్యా వీటికి స్థానం ఎంత? అవి ప్రజలకి చూపించే ఆదర్శం ఏమిటి అన్నది సంశయాస్పదమే

ఉదాత్తభావన ఉత్తమకల్పనఉన్నవాడే అది ఆదర్శప్రాయం కాగలదు. తద్వారానే విశ్వశ్రేయస్సు కూడా కలుగుతుంది. అందువల్లనే "విశ్వశ్రేయః కావ్యం" అన్న నానుడి ఏర్పడింది. కాని నిజం చెప్పాలంటే నేటి డిటెక్టివ్ సాహిత్యంలోని కథా వస్తువు ఇందుకు భిన్నంగా వుంటున్నదనక తప్పదు. పుస్తకమంతా కుపిత వాతావరణంలో సాగడమే దీనికి కారణం.

రెండు సిగరెట్టు పీకలు, చిరిగిపోయిన జాకెట్టు, అర్ధనగ్నశరీరంతో ఒక శవం, శ్రీయుతులు యుగంధర్, రాజు ఈ సమూహంతో ప్రతి నవలా రచయితా ఒక వందపేజీలు నింపేసి యాభైనయాపైసల వెలకి ప్రజలకి అందిస్తున్నాడు. దానికితోడు "ఫ్రీలాన్సు లైబ్రరీలు" ఒకటి. ఈవిధంగా కృత్రిమ మార్గంలో ప్రచారం సాగుతోంది.

ఒక నేరం జరగడం, ఆ నేరస్థుణ్ణి శోధించడానికి మార్గాన్వేషణ అందులో శోధకుడు చూపే బుద్ధికుశలత, విజ్ఞానము, విచక్షణ— ఇలా అపరాధ పరిశోధన యీ నవలల లక్ష్యం. కాని ప్రస్తుతం పుస్తకాలు అలా లేవు. నేరమునేరికి హత్యానేరమనే వింత ధోరణి బలపిలాయింది. ఇంగ్లీషుభాషలోని డిటెక్టివ్ నవలలు చదివితే కలిగే విశ్వాసం, మన పుస్తకాల్లో కలగకపోవడానికి ఇదే కారణం, ఒక హత్య, దాని చెంబడి కొన్ని హత్యలు- శవాలు. రక్తపు మరకలు- ఇలా అని భయానక రసముతో నిండిపోతున్నాయి ఈ దృశ్యధము చాలా శోచనీయం! అందువల్లనే యీ సాహిత్యం శాశ్వతత్వాన్ని పొందగలదా? అన్న సంశయం ఏర్పడుతోంది.

అలాని చెప్పి, యీ సాహిత్యాన్ని దూషించడం కాదు. ఈ సాహితీకారులు తమ దృక్పథాన్ని మార్చాలి. కేవలం భీభత్సంగాను, భయానకముగాను సాగించే యీ రచనలు బుద్ధికుశలతమ, గ్రహింపుశక్తిని పోగొట్టి, ఒకవిధమైన జడతాతత్త్వం ఏర్పడిపోతుంది. అందుచేత మా తన దృక్కులతో ఈ సాహిత్యానికి ప్రాణప్రతిష్ఠ చెయ్యడం ఎంతైనా అవసరం. మానవికమైన యీ హత్యలు, రక్తపాత దృశ్యాలనుంచి తమ దృష్టి మరల్చి, అపరాధ పరిశోధనలో క్రొత్త వెలుగు తీసుకురావాలి. అందుకు ప్రతిభచయితా యత్నించాలి. ఈవిధంగా జరిగినపుడు డిటెక్టివ్ సాహిత్యము ఊకదంపుడుసాహిత్యంగా కాక ఉజ్జ్వల సారస్వతానుబంధంగా నిలవగలదు!!

.....

కామన్వెల్తు దేశాలలోని అంధులకు సహాయం

లండన్, జూలై 11

జాతి, రంగు, తదితర వివక్షతలను అధిగమించి వివిధ దేశములలోని అంధులకు తగు సహాయం చేయవలసినదిగా బ్రిటిష్ ప్రజలకు టెలివిజన్ ద్వారా గత మాసం శ్రీ జాన్ విల్సన్ విజ్ఞప్తి చేశారు. అంధుల అభ్యున్నతికి కృషిచేస్తున్న రాయల్ కామన్వెల్తు సొసైటికి శ్రీ జాన్ విల్సన్ అధ్యక్షుడు. పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూండగా 14 వ ఏటనే అంధుడైనారు. అంధులైన ఆఫ్రికన్లు వ్యవసాయ పనులు నేర్చుకొంటున్న పద్ధతులను వివరించే బొమ్మలను చూపించారు. కామన్వెల్తు దేశాలన్నింటిలో కలసి మొత్తం 30,00,000 లమంది అంధులున్నారనిఅంచనా భారతదేశం పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్రికా, వెస్టు ఇండీస్‌లో ఎక్కువమంది అంధులున్నారు.

చిత్రసీమ

పెరిగే పిల్లల సమస్యలను వివరించే చిత్రం

"ది గ్రీన్ ఏజ్ సమ్మర్"

జోన్ లిటిల్ ఫీల్డ్

తల్లికి జబ్బు. చికిత్సకోసం ఆస్పత్రికి పంపిస్తారు. వేసవి సెలవులు గడిపేందుకు ఆమె నలుగురు సంతానమూ ఒక హోటల్‌కు వెళ్ళుతారు. నలుగురిలో ముగ్గురు ఆడపిల్లలు. ఒక కొడుకు.

ఆ పిల్లలంటే ఎందుకనో హోటలు యజమానికి సరిపడక పంపించి వేద్దామనుకుంటుంది. కానీ, ఆదే హోటల్‌లో బసచేస్తున్న ఇలియట్ అలా వీలులేదంటాడు. ఆ పిల్లలు హోటలులో ఉండవలసిందేనంటాడు. హోటలు యజమాని జిజీకి ఇలియట్ మీద ప్రేమ. కనుక అతని మాటను కాదనలేక ఆ నలుగురు పిల్లలనూ హోటలులో ఉండనిస్తుంది. ముగ్గురు ఆడపిల్లలలో పెద్దపిల్ల వయస్సు 16 సంవత్సరాలు. ఆడపిల్లకూడా ఇలియట్‌ను ప్రేమించుతుంది. అమాయకురాలు, యవ్వని, ఫ్యాషన్లు తెలియవు. కృతిమపు పోకడలులేవు. కనుక ఇలియట్‌కుకూడా నచ్చుతుంది. ఆమె- జాన్.

ఒక ఇలియట్ తమాషా మనిషి. వెన్నపూసవంటి మనస్సు. అయితే అతనికికోసం ఎప్పుడు ముంచుకు వస్తుందో ఎవరికీ తెలియదు.

జాన్ తమ్ముడు పాల్-వయస్సు 13 సంవత్సరాలు. వీళ్ళందరూఅంటే ఇలియట్ వాత్సల్యం ఒక చెంప ఎక్కువవుతూంటే మరొక చెంప జిజీకోపం ఎక్కువవుతుంది-అందరికీచాలా కష్టంగా ఉంటుంది. కథ చివరలో మెలోడ్రామా-ఇదీ "ది గ్రీన్ ఏజ్ సమ్మర్" ఇతి వృత్తం. లండన్‌లోని ఓడియన్ థియేటర్‌లో ఇటీవల ప్రతిశా ప్రతినిధులకు చూపించారు. రమల్ గార్డెన్ నవల ఆధారంగా తయారుచేసిన కథ ఇది. భారతదేశంలోని గంగానది దృశ్యాలలో తీసిన "ది రివర్" సినిమా కథకూడా ఈ రచయిత నవలయే ఆధారము, "ది గ్రీన్ ఏజ్ సమ్మర్". పెరిగే పిల్లల సమస్యలను చూపించే సినిమా.

దృశ్యాలన్నీ ఫ్రాన్స్‌లోనివి. ఫ్రెడరిక్ యంగ్ ఫొటోగ్రాఫ్ చాలా బాగున్నది. కెన్నెల్ మోర్, డానియల్ డరిక్స్, సుపావాయార్క్ ప్రభృతులు నటించారు. ఈ చిత్రం ఇంత అద్భుతంగా ఉండడానికి సుపావాయార్క్ నటన కారణమని చెప్పాలి. విద్యార్థినిగా, ఆందోళనతో కూడి ప్రేమగల యువతిగా చక్కగా నటించారు ఆమె.

దర్శకుడు-లూయిస్ గిల్బర్ట్, నిర్మాత-సావిల్.

డబుల్ బంక్:-తమాషాలూ సాహసాలూ, హాస్యం చూపించే చిత్రాల రోజులివి. అటువంటి చిత్రాలలో "డబుల్ బంక్"కు ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్నది. వివాహం తరువాత యువ భార్యా భర్తలిద్దరు ఒక పల్లనలో థేమ్స్ నదిలో విహారానికి బయలుదేరుతారు. పడవ నడపడం చేతకాదు "ప్రియుడికి" ఫ్రాన్స్‌లో ఒక రేవుకు చేరుతుంది పడవ. అట్లా చేరేలోగా జరిగిన సంఘటనలను చూపిస్తారు చిత్రంలో.

రచన - దర్శకత్వం- సి. ఎమ్. పెన్నింగ్టన్-రిచర్డ్స్-నిర్మాత-జార్జి హెచ్. బ్రేన్.

కన్నకొడుకు

ప్రేమలు, దుర్మార్గాలు, అనుమానాలు, హత్యలు అన్నీ ముడి వేయబడి చక్కని సంగీతంతో రంగరించబడిన "కన్నకొడుకు" చిత్రం దీపక్ మహల్ (హైద్రాబాద్) మినరావీ (నిజాం-హైద్రాబాద్) లలో 7 వ తేదీనుండి నడుస్తున్నది. ఈ చిత్రంలో రమణారెడ్డి. బాలకృష్ణ, ఛాయాదేవి ప్రేక్షకులకు అవసరమైనంత హాస్యము సృష్టించారు. జగ్గయ్య, రాజనాల మధ్య

ఆంగ్లేయ రచయితలు - భారతదేశ ఇతివృత్తం

శ్రీ ఫ్రాన్సిస్ వాట్సన్

ఇంగ్లీషులో భారతదేశం గురించిన గ్రంథాలు చాలా ఉన్నాయి. చాలా రకాల గ్రంథాలున్నాయి. అయితే వాటిలో కొన్ని మాత్రమే ప్రసిద్ధిలోనికి వచ్చినాయి. నామటుకు నేను భారతదేశం గురించి చదివిన గ్రంథములలో చాలా భాగం గ్రంథాలయాల అటకలమీద దుమ్ముకొట్టుకుంటున్నవి. చాలా సంవత్సరాలుగా ఆ గ్రంథాలు కావాలని అడిగిన వారెవరూ లేరు కాబోలు. నాకు చాలా యిష్టమైన పుస్తకాలలో కొన్ని చాలా చవక ధరకు చెత్తకాగితాల దుకాణములనుంచి కొన్నవి.

ఇద్దరు పరిశోధకులు తమ జీవితమంతా ధారపోసి పరిశోధనలుచేసి తుదకు పరస్పర విరుద్ధ నిర్ణయాలకు రాగలిగినంత ఇతివృత్తం ఉన్నది. అపోహలనూ అపార్థాలనూ అసహనాన్నీ బలపరిచే వివరాలు ఈ యిద్దరు పరిశోధకులలో ఒకరికి కనిపించవచ్చు. వివిధ రాజ్యాల మధ్య మామూలుగా ఉండే రాజకీయ సంబంధములకు అతీతంగా ఆంగ్లేయుల మనస్సులనూ, ఊహాశక్తిని భారతదేశం ఎంతగా ఉద్దీపింపచేసినదీ వివరించే భోగట్టా రెండో పరిశోధకునికి దొరకవచ్చు.

భారతదేశ గాలిలో:- ఒక మాట సూత్రం నిజము. అనుకూలముగానో, తెగనాడుతోనో, జాబులుగానో, పత్రికలలో వ్యాసములుగానో లేదా పాండిత్యం వెల్లివిరిసే గ్రంథముగానో ఆంగ్లేయులచేత రచనలు చేయించేదేదో భారతదేశ వాతావరణంలోనే ఉన్నది. చాలామంది జానికులూ, అధికారులూ ఉద్యోగాలనుంచి విరమించి ఇంగ్లండ్‌లో స్థిరపడిన తరువాత భారతదేశం గురించి తమకు కలిగిన అభిప్రాయములను పైపేర్కొనిన జాబులుగానో వ్యాసములుగానో, గ్రంథాలుగానో వివరించారు.

మూడు సంవత్సరాలు భారతదేశములో ఉన్నతరువాత రాబర్టు క్లైవ్ కోర్టుకు ఇట్లా అనిపించినది: "నీకంటె మహత్తరుడైన ఒక వ్యక్తి నీగదిలో నీతోఉంటే అతని ప్రభావం నీమీద కొంతలో కొంతగానైనా కనిపించుతుంది. భారతదేశం లక్షణాలు అంత శక్తి కలవి. అక్కడి గాలిలోనే అంతశక్తి ఉన్నది. విదేశీయునిలో అంత గొప్పగా అవిపనిచేసి తీరుతవి"

విచిత్రం:- ఇదొక విచిత్రం. అసలు భారతదేశానికి వెళ్ళని వెళ్ళని వారి మనస్సులలోనే ఎక్కువగా హాటం వేసుకు కూర్చున్నది భారతదేశము. భారతీయమైన ప్రతిదానిలోనూ ఎడ్మండ్ బర్క్ ఏ విధంగా మునిగిపోయినదీ భారతదేశం చూడకుండానే వ్రాశాడు మెకాలే.

ఐరోపాలో ఉంటూ షెల్లీవ్రాసిన కవితలో భారతీయ భావాలు కలిగించిన ఉద్దీపనం వ్యక్తమవుతుంది. ప్రాచ్యదేశముల గ్రంథాలను చదివితే సర్ కొలిరిడ్జికి కవితావేశం వచ్చేది.

మధ్యయుగంలో:-మధ్యయుగంలో ఆంగ్లేయులకు భారతదేశంతో పరిచయం కథలద్వారా. అలెగ్జాండర్ ది గ్రేట్, మెగస్తనీస్‌లకు సంబంధించిన కథలవి. ఇదంతా దేనికీ "ఇండియా" అనే మాటను చూడండి పర్షియా, గ్రీక్, లాటిన్ భాషల కలయిక ఈ పదము. చాలా- ఆ పదమే అస్ఫుటంగానే అయినా కొంత ఉద్దీపనం కలిగించినది ఆంగ్లేయులకు. అస్పష్టమైనదే అయినా కచ్చితమైన అభిప్రాయములే ఏర్పడినవి, ఆనాటి ఆంగ్లేయులకు భారతదేశం గురించి. ఈనాడు మనకు తెలిసినదీ - ఇంతకు పూర్వపు ఆంగ్లేయ రచయితలకూ తెలియనిదీ ఒక వాస్తవం ఉన్నది! పంచతంత్రం జాతక కథలవంటి భారతీయ కథల ధోరణిలో తెలియకుండానే చాలామంది పాశ్చాత్య కథారచయితలు వ్రాశారు.

ఛాసర్ వ్రాసిన "కాంటర్‌బరీ టేల్స్"లోని "ఫార్టవర్స్ టేల్"కు బౌద్ధ కథలలో ఒకటి ఆధారము. మర్చంట్ ఆఫ్ వెన్నీస్‌లోని మూడు ధిరణుల సంఘటనకూ బుద్ధ కథలకూ సంబంధంకలదని షేక్స్పియర్‌కు ఎంత తెలుసో ఛాసర్‌కు తన కథకు ఆధారము సంగతీ అంతే తెలుసు.

16వ శతాబ్దానికి పూర్వం భారతదేశంతో ఆంగ్లేయుల పరిచయము యాత్రికులూ, వ్యాపారస్థులద్వారా ఈనాడు మనం అనుకొనే దానికంటే ఎక్కువగానే ఉండి ఉంటుంది అపరిచయం. ఆ యాత్రికుల కథలలో ఈనాటికీమిగిలిఉన్న వాటిలో ఎక్కువ భాగం కాకమ్మ కథలల్లే ఉంటవి.

భారతదేశానికి 1579 లో మొట్ట మొదటి ఆంగ్లేయుడు వచ్చాడు. మరి మనరుద్దీపనోద్యమం సర్వే సర్వత్రా తొణికిసలాడే చరిత్రలో ఎక్కడ కార్యాచరణఆగి సాహిత్యం ప్రారంభమైనదో ఎట్లాచెప్పగలమూ? స్పెన్సర్ వ్రాసిన "ఫెయిరీ క్వీన్"లో భారతదేశం ప్రస్తావన ఆరుసార్లు వచ్చింది. మరి స్పెన్సర్ ప్లాటో తత్వశాస్త్రం పరిశీలించాడు. అంటే తెలియకుండానే ఉపనిషత్తులకు సన్నిహితుడైనాడన్న మాట. ఉపనిషత్తులు పూర్తిగా తెలియకపోవచ్చు. కానీ ఆ ధోరణి జిజ్ఞాసకు సన్నిహితుడైనాడన్నమాట. 1590 లో ఆసియా ఇతివృత్తంతో మొదటి నాటకం "టాంబర్‌లేన్ ది గ్రేట్"ను మార్లో ప్రచురించాడు. ఏనాటకంలో భారతదేశం గురించిన ఆదజాలం ఉన్నది.

షేక్స్పియర్ ది విశ్వ మేధ ప్రాంతీయతకు ప్రాముఖ్యం లేదు. "టెంపెస్టు"లో భారతదేశం ప్రస్తావనలేదు కానీ వర్ణనలు ఈజిప్టు అవతలి తూర్పుదేశాల చిత్రములను చూపించుతవి. షేక్స్పియర్ సంయమనానికీ, సంవిధానమునకూ ఊహాశక్తికీ అది తార్కాణం.

తెలుగు రచయితల పరిచయగ్రంథం

దక్షిణభాషా పుస్తక సంస్థ కృషి

మద్రాస్, జూలై 11

దక్షిణ భాషా పుస్తక సంస్థ సమాచార శాఖ తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో రచయితలను గురించిన వివరాలను సేకరిస్తున్నది. ఈ నాలుగు దాక్షిణాత్య భాషలలో రచయిత లందరిని గురించిన భోగట్టా సేకరించి త్వరలో ఆయా భాషలలో వేరు వేరు సంపుటాలుగా ప్రకటింపజేయడానికి ఈ సంస్థ సన్నాహాలు చేస్తున్నది.

చాలా మంది రచయితలు తమను గురించిన వివరాలను ఈ సంస్థ పంపిన ఫారాలలోనింపి పంపారు. ఇంతవరకు ఈవిధంగా తమను గురించిన వివరాలు ఈ సంస్థకు అందజేయని రచయితల సహకారం కూడా ఈ సంస్థ అర్థిస్తున్నది. ఈ సంపుటాలలో రచయిత లందరిని గురించిన వివరాలు ప్రకటించి, ఆ విధంగా ఈ గ్రంథాన్ని బహుళ ప్రయోజనకారిగా రూపొందించాలని ఈ సంస్థ కృషి చేస్తుంది.

కనుక, ఇంతవరకు తమను గురించిన భోగట్టాను ఈ సంస్థకు అందజేయని రచయితలందరు దయచేసి తమ చిరునామాలను ఈసంస్థకు తెలిపి, అపైన ఈ సంస్థ సమాచారశాఖ తంపే ఫారాలను వెనువెంటనే పూర్తి చేసి దక్షిణభాషా పుస్తక సంస్థ, సమాచార శాఖ, 25 స్ట్రెల్లింగ్‌రోడ్, మద్రాస్-31 చిరునామాకు పంపాలని దక్షిణభాషా పుస్తక సంస్థ జనరల్ మేనేజరు అభ్యర్థించారు.

ఉపాధ్యాయుల శిక్షణకు కామన్వెల్తు ధన సహాయ పథకం

ఆచార్య ఎన్. కె. సిద్ధాంత ప్రశంస

లండన్, జూలై 11

ఉపాధ్యాయుల శిక్షణకు క్రిందటి సంవత్సరం ప్రారంభమైన కామన్వెల్తు ధనసహాయ పథకం చాలా ప్రయోజనకరమైనదని ప్రశంసించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య ఎన్. కె. సిద్ధాంత. ఈ పథకం ప్రకారం శిక్షణపొందే ఉపాధ్యాయులు తమ తమ దేశములకు తిరిగివెళ్ళిన తరువాత ఆయా విషయాలను ఇతర ఉపాధ్యాయులకు నేర్పుతారు. కనుక ఇది చాలా ప్రయోజనకరమైన పథకమన్నారు ఆచార్య సిద్ధాంత లీడ్స్‌లో.

కంటి వ్యాధుల నివారణకు కొత్తమందు

లండన్, జూలై 11

కంటిలోపలి గుడ్డు లోపములవల్ల వచ్చే రేణికటి, తిమిరము వంటి వ్యాధులకు కొత్త మందును జెరూసలెమ్‌లోని సెయింట్ జాన్ కంటి ఆస్పత్రి డాక్టరు సర్ స్టెవర్డు డ్యూక్-ఎల్డర్ కనిపెట్టారు. టీకాల మందును వాడి ప్రయోగాలు చేశారు. ఇక ఇప్పుడు లండన్‌లో కొంత మందిమీ మందు వాడి ఫలితములను పరిశీలించే ప్రయోగములు జరుగుతవి. రేణికటి వ్యాధికి ఇంతవరకూ సరయిన మందు లేనేలేదనవచ్చు. ఇప్పటి పరిశోధనలు సఫలమైతే చాలా రకముల రేణికటి వ్యాధిని నివారించడం సాధ్యం కావచ్చు.

పంచదార మిల్లు యంత్రాల పరిశ్రమ

న్యూఢిల్లీ, జూలై 11

దేశంలో పంచదార మిల్లు యంత్రముల పరిశ్రమ నుస్థిరంగా నెలకొన్నదని చెప్పవచ్చును. గత 5 ఏళ్ళలో యీ పరిశ్రమ ఎంతో అభివృద్ధిని సాధించింది; యావత్తు దేశంలోను పంచదార ఫ్యాక్టరీలకు కావలసిన యంత్రాలను పూర్తిగా సరఫరా చేయగల స్థితికి యీ పరిశ్రమ ఇప్పుడు అభివృద్ధిజెందింది.

1951 లోరూ. 9.00 లక్షల విలువ గల పంచదార మిల్లు యంత్రాలు ఉత్పత్తి అయితే, 1959-60 లో రూ. 419 లక్షల ఖరీదు చేసే యంత్రములు ఉత్పత్తి అయినాయి.

పంచదార మిల్లులకు కావలసిన పూర్తి యంత్రాలను ఉత్పత్తి చేయగల పారిశ్రామిక సంస్థలు దేశంలో ప్రస్తుతం ఏడు ఉన్నాయి. వచ్చే ఆర్డర్లనుబట్టి పంచదార ఫ్యాక్టరీలకు కావలసిన వివిధ రకాల యంత్ర సామగ్రులను ఉత్పత్తి చేసే ఇతర కంపెనీలు 15 దాకా ఉన్నాయి.

సుప్రసిద్ధమైన విదేశీ సంస్థలతో కలిసి పంచదార మిల్లు యంత్రాలను ఉత్పత్తి చేస్తున్న 6 పెద్ద కంపెనీలు, పూర్తి పంచదార ఫ్యాక్టరీలను ఉత్పత్తి చేసి, సరఫరా చేయ గలందులకై రెండు పెద్ద ఉమ్మడి కంపెనీల క్రింద ఏర్పాటైనాయి. పేరుగల ఒక బ్రిటిష్ కంపెనీతో కలిసి ఇతర పంచదార మిల్లు యంత్రాలతోపాటు మిల్లు టర్బైన్‌గియర్లను ఉత్పత్తి చేయగలందులకై ఒక కంపెనీకి ఇటీవల లైసెన్సు ఇచ్చారు.

ఈ పరిశ్రమకు సంబంధించి ఒక సంఘం ఏర్పాటు చేశారు. ఈ సంఘం 1000, 1200 టన్నుల ప్రామాణికమైన పంచదార మిల్లుకు ప్రమాణాలను,ధరలను ఖరారు చేసింది. క్రొత్త మిల్లులు ఏర్పాటు చేయడానికీ, పాత మిల్లులను అభివృద్ధిపరచడానికీ సంబంధించిన దరఖాస్తులను పరిశీలించే పని కూడా యీ సంఘానికి అప్పగించారు.

స్వదేశీ ఉత్పత్తిదారులు తయారు చేసిన రెండు పూర్తి పంచదార మిల్లులు ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలలో ఉత్పత్తి ప్రారంభించాయి.

పాత మిల్లుల అభివృద్ధి కోసంగాని లేదా పాత యంత్రసామగ్రుల స్థానే కొత్తవాటిని సరఫరా చేయడం నిమిత్తముగాని, మొత్తం 9 ప్రామాణికమైన మిల్లులతో సమానమైన యంత్రములను, సుమారు 12 కొత్త ప్రామాణిక మైన మిల్లులను స్వదేశంలో ఏటా ఉత్పత్తి చేయడానికి ఇప్పుడు అవకాశం ఉంది.

1960-61 సీజనుకి, 1960-63 సీజనుకు 12 మిల్లులను కేటాయించడము యిప్పటికి జరిగింది. అంటే 1963 సంవత్సరాంతంవరకు దేశంలోని పంచదార యంత్రాల పరిశ్రమకు పూర్తిగా ఉత్పత్తి సామర్థ్యం మేరకు పని ఉంటుంది.

స్వదేశంలో ఇప్పుడు 1000/1200 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంగల పూర్తి మిల్లు ధర రూ. 84 లక్షలు కాగా, ఆ మొత్తంలో రూ. 16 లక్షల మేరకు విదేశీ ద్రవ్యం వెచ్చించవలసిఉంటుంది. టర్బైన్లు, గియరింగులు, రిడక్షన్ గియర్ యూనిట్లు, ఇత్తడి గొట్టాలు, స్వదేశంలోనే తయారు చేయడము ప్రారంభించినప్పుడు, ఒక పూర్తి పంచదార మిల్లు నుత్పత్తి చేయడానికి వెచ్చించవలసిన విదేశీ ద్రవ్యం రూ. 10 లక్షలు లేదా అంతకులోపుకు తగ్గుతుంది.

1965-66 నాటికి దేశంలో ఏటా మొత్తం రూ. 16 కోట్ల ఖరీదు చేసే పంచదార మిల్లు యంత్రాలను ఉత్పత్తి చేయడానికి వీలు అవుతుంది.

భారతీయునికి కామన్వెల్తు పోలీస్ వ్యాసరచన బహుమతి

క్వీన్స్ పోలీస్ గోల్డ్ మెడల్ వ్యాస రచన పోటీలో రెండవ బహుమతి బీహార్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కే. సి. సిన్హాకు లభించినది. మొదటి బహుమతి రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ దళం తాలూకు కానిస్టేబుల్ ఆర్. ఎఫ్. లన్నీకి లభించినది. ఈ వ్యాస రచన పోటీలు 1929 నుంచీ జరుగుతున్నది. విదేశీయునికి బహుమతి లభించడం ఇది రెండవసారి. "నేరనిరోధక శాస్త్రంలో పరిశోధనలకు పోలీసులు చేయదగు సహాయం" అనే ఈసంవత్సరం పోటీ అంశము.

అధీన ప్రాంతాల అభ్యున్నతికి 1,27,50,000 పౌండ్లు

లండన్, జూలై 11

వలసల అభ్యున్నతి, సంక్షేమ చట్టాల ప్రకారం ఈ సంవత్సరం మొదటి అయిదు నెలల్లో అధీన ప్రాంతాల అభ్యున్నతికి అప్పుగానూ, సహాయంగానూ 1,27,50,000 పౌండ్లు యునైటెడ్ కింగ్డమ్ ప్రభుత్వం ఇచ్చింది. మేలో 40 మొత్తాలు మంజూరైనవి. మంజూరైన డబ్బు పౌ

భారతదేశంలోని ఇద్దరు టెక్స్‌టైల్ నిపుణులకు బ్రిటిష్ బహుమతులు

లండన్, జూలై 11

మధురైలోని వస్త్రాల మిల్లు సాంకేతిక విభాగం డైరెక్టరు శ్రీ వి. డక్స్‌బరీకీ. మేట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీ జె. టి. పార్ట్‌ల్స్‌కూ బ్రిటిష్ టెక్స్‌టైల్ ఇన్‌స్టిట్యూట్ బహుమతులు లభించినవి. మధుర మిల్లులో ఉద్యోగానికి ముందు మాంచెస్టర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీలో అధ్యాపకుడుగా పనిచేశారు. శ్రీ డక్స్‌బరీ మధురలోని ఎ. ఎఫ్. హార్వే లిమిటెడ్ సాంకేతిక విభాగం డైరెక్టరు ఇప్పుడు.

బ్రిటిష్ టెక్స్‌టైల్ ఇన్‌స్టిట్యూట్ అంతర్జాతీయ సంస్థ, 8000 కంటే ఎక్కువ మంది సభ్యులున్నారు. వీరిలో ఎక్కువ మంది విదేశీయులు, టెక్స్‌టైల్ టెక్నాలజీలో అభివృద్ధికి కృషి చేయడం ఆ సంస్థల లక్ష్యము.

గనులలో కార్మికులను చేరవేసే కొత్తవాహనం

లండన్, జూలై 11

నాటింగ్‌హామ్ షైర్‌లోని ఒక గనిలో-2 ఫర్లాంగులు భూములోకి కార్మికులను తీసుకువెళ్ళే కొత్త వాహనము వాడుకలోకి రానున్నది. "స్కెలిఫ్ట్" అని దీనిపేరు. క్లిఫ్టన్‌లోని ఒక గనిలో ఇప్పటికే ఇది వాడుకలో ఉన్నది. ఇందులో ఇనుపతీగెలతో అల్లిన గట్టి తాడు ఒకటి ఉంటుంది. ఆ తాడుకు వేలాడుతూ కొన్ని కుర్చీలు ఉంటవి. గంటకు నాలుగు మైళ్ళ వేగంలో శ్రామికులను ఈ కుర్చీలలో చేరవేయవచ్చు. మామూలు రైలులో కంటే ఈ వాహనంలో ప్రమాదాల నష్టం తక్కువ, ఎందు కనంటే శ్రామికులందరూ రైలులో మాదిరిగా యీ వాహనంలో ఒకే ఒక చోట ఉండరు. ఎడం ఎడంగా ఉంటవి కుర్చీలు. ఇంకొక సౌకర్యం - ప్రమాదం జరిగినా శ్రామికుల పాదాలు భూమినుంచి 18 అంగుళాల కంటే ఎక్కువ ఎత్తున ఎప్పుడూ ఉండవు. అదికాక మార్గము వెంట "సిగ్నల్ వైర్" కూడా ఉంటుంది.

6,00,000.మారిషస్‌లో ట్రంకు రోడ్ నిర్మాణానికి పౌ 1,85,924 కూడా యీ మొత్తంలో ఉన్నది.

శ్రీనాథభారతము

కాశీఖండము (5)

శ్రీనాథుని కవిత్వము - కాశీఖండము

శ్రీనాథ మహాకవి సంస్కృతాంధ్ర భాషలయం దపారమైన శాస్త్ర సమ్మతమైన పాండిత్యము గలవాడు. తనకుఁగల శాస్త్ర పాండిత్యమును శ్రీనాథుడు కాశీఖండ రచనమున జూపించెను. సంస్కృత భాషా ప్రౌఢిమ-తెలుగు నుడికారము లీగ్రంథమున గలవు. సంస్కృత మూల గ్రంథ శ్లోకములకు స్వేచ్ఛాను వాదము జేయుచు అన్య గ్రంథములందుండు ఉదాత్త భావములను కాశీఖండమున సంతరించెను. కాశీఖండమునగల శ్రీనాథుని శయ్యా సౌభాగ్యము మనస్సును పులకరింపజేసి దదువరుల కానందము గల్గించును.

ద్వితీయాశ్వాసమున, అగస్త్యుడు కాశిని విడువవలసి వచ్చుచున్నది గదాయని "మరులు గుడిచిన పోల్కి, నవస్మారం బెత్తినపుగిది..... నోసరిల్లుచు నున్సురనుచు.....నుండెనని" వర్ణించినాడు. కాశీనగరమును విడుచునపుడు.

వరమ కల్యాణి! యోభాగీరథీ! గంగ
వార్థిభామిని! పోయివత్తునమ్మ
యమరేంద్రులార! లోలార్క కేశవులార
వనజసంభవ! పోయివత్తునయ్య
శ్రీ విశాలాక్షీ! దాక్షిణ్య పుణ్య కటాక్ష
వాసవార్చిత! పోయివత్తునమ్మ
శ్రీపూర్ణ భద్రపారిషద నాయకులార
పటుకభైరవ! పోయివత్తునయ్య
తీర్థ సంవాసులార! కృతార్థులార
పాశుపతులార! భాగ్య సంపన్నులార
మందిరోద్యాన వాటి కామతములార
పోయివచ్చెదమీ కాశీపురము వెడలి. (2-139)

అని ప్రతియొక్కరిని తుదకు మందిరోద్యాన వాటికామతములను-హృదయము ద్రవింపునట్లు అయ్య-అమ్మ అని చెప్పి-సెలవు తీసికొనినాడు. కాశీనగరమునకు తనకు-యికమీదట సంబంధములేనట్లు! పోయివచ్చెదమీ కాశీపురము వెడలి, అని చెప్పినాడు.

కాశీనగరమును విడిచి వెళ్ళుచు

సీ॥ కలహంసి! రారాదె కదలి నాతోఁగూడి
నీవేలవత్తమ్మ వెమ్మినుండి
2. కదలికా కాంతార! కదలిరాననుగూడి
3. శ్రీ విశాలాక్షీ! విచ్చేయు నాతోఁగూడి
4. నాతోడగూడి యంతర్గేహ! యేతెమ్ము.
గీ॥ రండుననుగూడి యోవరిగ్రాట్టులార!
వత్సలతగల్గి మీరేలవత్తురయ్య (2-140)

అని ప్రతియొక్కరిని పేరుపెట్టి నాతోఁగూడి రండని యడిగి "నీవేలవత్తువని" సమాధానము చెప్పుకొని, మీరు "సౌఖ్య జలరాశి గాశిబాసి పరమ నిరాభగ్యుడైన నా పజ్జబట్టి" యేలవత్తురని నిష్ఠురములాడినాడు.

ఇది సహజమే! సుఖము-ముక్తి-సర్వసంపదలనిచ్చు కాశిని విడిచి-కాంతారమునకు తన వెంటరమ్మనిన ఎవరువత్తురు? రారని తనకుదానే సమాధానించుకొని, సాహచర్యముచేత నిష్ఠురములాడి వెళ్ళినాడు.

అట్లే కాశీ వియోగమునకు బరితపించుచు,

కామధేనువు దనయిఁట గట్టినాడు
కలవు తన తోటలోపల గల్పతరులు.
అట్టి యింద్రుడు ప్రార్థించెనిట్టినన్ను
నింతపనికియ్యకోకుండ నెటు నేర్తు! (2-106)

వనియు.

సురలు ప్రార్థింపగా బ్రతి పతము చేసి
యెట్టుపోకుండ నేర్తు నేనిం పాడ. (2-112)

భావమునకు వెలుగువచ్చునట్లొక పదమును- ముఖ్యమైన దానిని ఉపయోగించుటలో శ్రీనాథుడు నేర్పరి. "ఇంతవాడ" అను పదములో తాను సప్త సముద్రముల నీటిని ద్రావినవాడననియు, నహుషునొక్క హుంకారమున పదభ్రష్టు గావించినవాడననియు, వాతాపిదనుజుని జీర్ణించుకొనినవాడననియు భావములున్నవి.

అట్లే లోపాముద్రా సహితుడై అగస్త్యుడు వింధ్య పర్వతమును దటిని ధరిత్రిలోనే గ్రమ్మఅవచ్చునంతవఱకు నీవు వొదిగి యుండవలయును. "చేయు నాయజ్ఞ లెస్సయౌజేయకున్న నెఱిగెదవుగాక" అని బెదిరించుటలో "ఎఱిగెదవుగాక" అను పదమున నాప్రతాపాతిశయమును-తపో మహత్వాదికమును కావ ప్రభావమును, తెలిసికొమ్మనుభావ మిమిడియున్నది.

వారదుడు వింధ్య పర్వతముతో.

నాతో నీ విపుడెట్టులాడితి ప్రధానత్వంబపేక్షించి
నాతో నట్లవయాడ మేరువు-అని (1-103)
నీవెఱుంగుదు నీలావు నిక్కువముగ
నెఱుగుదనలావుతానమ్మహీ ధరముదానె!

మీయిద్దర తారతమ్యము-ఎంతవారును దెలియంగ నెంతవారు? అని వారికి వైరము గల్పించినాడు.

భావము స్ఫురించుటకు-సన్నివేశ సౌందర్యమునకు శ్రీనాథుడు పాత్రలను సృష్టించును. ప్రథమ శ్వాసమున వారదుడు వింధ్యమును సమీపించునపుడు ఒక తనుమధ్య గాంధర్వ విద్య నభ్యసించుటకాతని జేరినదని మహతియామె చేతియందున్నదని-ఆమె వారదుని వెంట నడచుచున్నదని-వ్రాసినాడు.

సన్నివేశము నందగింపజేయుటకు శ్రీనాథుడు కొన్ని సవరణలు సైతముచేయును. దేవతలు-మునులు అగస్త్య మహర్షిని ప్రార్థింపవచ్చినారు. బృహస్పతి అగస్త్యుని

సీ॥ ధన్యాత్మకుండవు మాన్యుండవెంతయు-అని పొగడి
.....ఇట్టి నిను వేడవచ్చితి మిందఱమును
గమలగర్భుని యానతి గాశిపురికి
భువన సంక్షోభకారియై పుట్టెనొక్క
కడిది యుత్పాతమది నీవు గడపవలయు (2-69)

నని చెప్పి-లోపాముద్రను కనుగొని

అమ్మ! కుశలంబె? సాధ్వి! యనామయంబె!
దేవి భద్రంబె? లెస్సలా! పూవుబోడి
సార పరమ పతివ్రతాచార వైభ
వాధి రాజ్యంబు జరుగుచున్నదియె తరుణి! 2-71

అని- లోపాముద్రను పొగడి ప్రసక్తానుప్రసక్తంబుగా స్త్రీ ధర్మము-దుష్ట స్త్రీధర్మంబు-పతివ్రతా మాహాత్మ్యంబు 22పద్యములలో బ్రశంసించి(చెప్పి)

మా వచ్చిన కార్యమునకు
నీవనుకూలత భజించి నిర్మల కరుణా
శ్రీ వెలయగ బ్రార్థింపుము
నీ వల్లభు భువన కుశల నిర్వాహకునిన్! 2-94

అని యర్థించినాడు. లోపాముద్రను ప్రార్థించినగాని కార్యసాఫల్యము కాదని బృహస్పతి భావము. ఈ ఘట్టమున మూల గ్రంథము సంస్కరింపబడినది. ఇందు శ్రీనాథుని లోకజ్ఞత ఔచిత్యము- సరసత్వాదులు గోచరించును.

పంచమాశ్వాసమున కళావత్యుపాఖ్యానమున కళావతి మరుజన్మమున భర్తతో చిత్రపటమునం గల విశేషములు దెల్పుచు

బి. ఎన్. శాస్త్రి

సీ॥ అదె వియద్వాహిని, యదె మణికర్ణిక
యదె కాశి నిఖిల కల్యాణరాశి
యదె విధాతృ కపాల మవని రాలిన చోటు
వాడే శ్రీమత్కాల పటుక రాజు
పంచతీర్థంబదె ప్రణవ మంత్రాకృతి
మత్స్యోదరీ నామమండల మదె
కామేశ్వరుడు వాడె స్కందేశ్వరుడు వాడె
వాడె వినాయకేశ్వరుడు హరుడు
శశి కిరీటుండు పార్వతీశ్వరుడు వాడె
వాడె భృంగీశు డధ్వరేశ్వరుడువాడె
వాడె యష్టాదశాంగుళేశ్వరుడు హరుడు
ధర్మశాస్త్రీశ్వరుడు వాడె - ధరణినాథ (5-177)

అని అదిగో! అది గంగానది-అది మణికర్ణికా ఘట్టము అదేకాశి - వాడు-పటుకరాజు - ఇట్లు నాటకపాత్రధారివలె- కాశీక్షేత్రమునందలి విశేషములను చూపినట్లు వర్ణించినాడు.

చతుర్థాశ్వాసమున - వైశ్వానరునకు బంధ్రెండవయేట గండమున్నదని దేవర్షి నారదుడు విశ్వానరునకు దెల్పెను. అంత నాతడు దుఃఖించుచుండెను. వైశ్వానరుడు తలిదండ్రుల దుఃఖమును గాంచి,

ఓయమ్మ యేలమ్మ యాపతాపమందెద
వో తండ్రి యేలయ్య భీతిబొందెదు (4-87)

అని వారిని బుజ్జగించి మృత్యువును "ఆగ్రహమున దీర్ఘనిద్రాత సంపాత నిర్వృణోగ్ర కఠినతర వామపద పార్ష్ణిఘట్టనమున" పండులరాలంగదన్ను వాడవనియు మృత్యుంజయుడు నాశ్రయించి మృత్యువును విగతానుజీవి జేసెదనని బలికి - తపమునుచేయ వెడలినాడు.

చతుర్థాశ్వాసమున కుబేర వృత్తాంతమున గుణనిధి సొమ్ములు పరిగ్రహించి జూదములాడుచు కాలము వెళ్ళబుచ్చుచుండెను. ఒకనాడు యజ్ఞదత్తుడు రాజనిధిని వెళ్ళుచు తానింతకుమున్ను తనభార్య కొసంగిన అంగుళీయకము నొక జూదరి వ్రేలికుండుటనుచూచి వానినడిగిన జాజూదరి.

తే॥ అక్షధూర్తులలోన నీయనుగు గొడుకు
దొరయు నంతటి యక్షధూర్తుండులేడు
క్షితితలంబున యాగదీక్షితులలోన
గీర్తి నీయట్టి యాగదీక్షితుడులేడు (4-101)

అని పలికిన విని "లజ్జాక్రోధంబులు మనఁబున ముప్పిరిగొన్న యజ్ఞదత్తుం డర్థమండితంబైన మూర్ధంబున నీర్కాలి దోవతి నటిమంటి జుట్టుకొని యటకేతెంచి మెంగఁబు గంటువెట్టుకొని సోమిదమ్మ! (4-102) ఏమి చేయుచున్నదాన! విటురమ్మ!" అని పిలిచి

శా॥ అంగోద్వర్తన వేళ నీవు దరహాసాంకూరము ల్లోచనా
పాంగ ప్రాంతములందిగుర్వ నొక సయ్యాటంబు గల్పించి నా
యంగుళ్యాభరణంబు పుచ్చుకొనవా? యా యుంగరం బిప్పుడే
శృంగారింపనిచేత బావకునకున్ జేయన్ హవిర్దానమున్. (4-104)

ఆ యుంగరము ధరించికాని పావకునకు హవిర్దానము చేయవని దేవర్షి నారదుడు విశ్వానరునకు దెల్పెను. అంత నాతడు దుఃఖించుచుండెను. వైశ్వానరుడు తలిదండ్రుల దుఃఖమును గాంచి,

ఓయమ్మ యేలమ్మ యాపతాపమందెద
వో తండ్రి యేలయ్య భీతిబొందెదు (4-87)

అని వారిని బుజ్జగించి మృత్యువును "ఆగ్రహమున దీర్ఘనిద్రాత సంపాత నిర్వృణోగ్ర కఠినతర వామపద పార్ష్ణిఘట్టనమున" పండులరాలంగదన్ను వాడవనియు మృత్యుంజయుడు నాశ్రయించి మృత్యువును విగతానుజీవి జేసెదనని బలికి - తపమునుచేయ వెడలినాడు.

చతుర్థాశ్వాసమున కుబేర వృత్తాంతమున గుణనిధి సొమ్ములు పరిగ్రహించి జూదములాడుచు కాలము వెళ్ళబుచ్చుచుండెను. ఒకనాడు యజ్ఞదత్తుడు రాజనిధిని వెళ్ళుచు తానింతకుమున్ను తనభార్య కొసంగిన అంగుళీయకము నొక జూదరి వ్రేలికుండుటనుచూచి వానినడిగిన జాజూదరి.

తే॥ అక్షధూర్తులలోన నీయనుగు గొడుకు
దొరయు నంతటి యక్షధూర్తుండులేడు
క్షితితలంబున యాగదీక్షితులలోన
గీర్తి నీయట్టి యాగదీక్షితుడులేడు (4-101)

అని పలికిన విని "లజ్జాక్రోధంబులు మనఁబున ముప్పిరిగొన్న యజ్ఞదత్తుం డర్థమండితంబైన మూర్ధంబున నీర్కాలి దోవతి నటిమంటి జుట్టుకొని యటకేతెంచి మెంగఁబు గంటువెట్టుకొని సోమిదమ్మ! (4-102) ఏమి చేయుచున్నదాన! విటురమ్మ!" అని పిలిచి

శా॥ అంగోద్వర్తన వేళ నీవు దరహాసాంకూరము ల్లోచనా
పాంగ ప్రాంతములందిగుర్వ నొక సయ్యాటంబు గల్పించి నా
యంగుళ్యాభరణంబు పుచ్చుకొనవా? యా యుంగరం బిప్పుడే
శృంగారింపనిచేత బావకునకున్ జేయన్ హవిర్దానమున్. (4-104)

ఆ యుంగరము ధరించికాని పావకునకు హవిర్దానము చేయవని కోపమున బలికినాడు. యజ్ఞదత్తుని దీక్షిత కేసము అర్థముండిత శిరము శిరమునకు జుట్టున్ దోవతి మడుపు మున్నగు ఆకార చేష్టాదికములు వైదిక శ్రేష్ఠుని- తలపించును.

కొడుకుపై గల ప్రేమతో సోమిదమ్మ భర్తను సమాధానపరచుటకు-

"పదిలముగ మందరసమునందు బరణలోన
నునిచి దాచినదాన మీ యుంగరంబు
తీరదిప్పుడు పెట్టె శోధించి చూడ
నారగించిన పిదపనే నధిప! తెత్తు" (4-105)

నని బలికినది.

ఇచట శ్రీనాథుడు - వైదిక దంపతుల యాచారచేష్టలు - పేష భాషలు - సాధారణ గృహస్థులలో నుండు వాతావరణము ననుసరించి చిత్రించినాడు.

(ఇంకా ఉంది)

చిత్రసీమ

(8వ పేజీ తరువాయి)

అయా ద్వారా వెల్లడి కావడం చివరకు స్టంటుతో కథ సుఖాంతమౌతుంది.

ఈ చిత్రం మొత్తానికి దేవిక, కృష్ణకుమారి నటన జీవం పోసింది. కోదండపాణి క్రొత్తగా చేపట్టిన సంగీత దర్శకత్వం విజయవంతంగా నిర్వహించబడిందనవచ్చు. సదాశివ బ్రహ్మం సంభాషణలు సరిగా అతకలేదు. ఈ చిత్రంలో శాంతి అను కొత్త నాట్యతార కూడా పరిచయం చేయబడింది. అన్ని హంగులు, అన్ని ఆకర్షణలు కలిగిన చిత్రమే యీ "కన్నకొడుకు"

జలదీపం

దక్షిణ భారత సినీ ప్రేడర్స్ అసోసియేషన్‌చే సమర్పించబడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నిర

ప్రకటన నెం. (10)

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

1961, ఆంధ్ర ప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్ర ప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీసులలో టైపిస్టులు, స్టెనో టైపిస్టులు గుమాస్తాలు (సెక్యూరిటీ చెల్లించవలసినట్టి గుమాస్తాల పదవులతో సహా) పదవులకు మరియు ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీసులో టైపిస్టులు, స్టెనో టైపిస్టుల పదవుల నియామకమునకు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతములలోని నిమ్నతరగతులు, కొండజాతులకు సంబంధించిన వ్యక్తులకు ప్రత్యేక పోటీ పరీక్ష.

"ఆంధ్రప్రదేశ్ గెజెట్ 29-6-1961 తేదీన ప్రచురించబడిన కమీషన్ యొక్క ప్రకటన తేది: 20 6-1961 దాని కి సెక్యూరిటీ కలిగియున్నట్టి గుమాస్తాల పదవులతో సహా గుమాస్తాల పదవులకు మరియు స్టెనో టైపిస్టులతో సహా టైపిస్టుల పదవులకు దరఖాస్తులు పంపియున్నట్టి నిమ్నతరగతుల, కొండజాతుల అభ్యర్థులు తిరిగి దరఖాస్తులు పంపనవసరములేదు. అట్టి వారి కేసులు యీ ప్రత్యేక పోటీపరీక్షకు కమీషన్ చే పరిశీలించబడును."

దిగువ పదవులకు నేరుగా రిక్రూట్ మెంటుకు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చే 1961లో నిర్వహించుటకు నిమ్న తరగతుల, కొండజాతుల వారికి ఎస్. ఎస్.ఎల్. సి. స్థాయిప్రత్యేకపోటీ పరీక్ష ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడు చున్నవి.

(1) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్ర ప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీసులలో లోవర్ డివిజన్ గుమాస్తాలు:- (ఎ) సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసినవి (బి) సెక్యూరిటీ డిపాజిట్ చేయనవసరములేనివి.

(2) ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీస్, ఆంధ్ర ప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్ర ప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీసులలో టైపిస్టులు, స్టెనో టైపిస్టులు.

వయస్సు:- ముల్కీ సర్టిఫికెట్ లేనివారు 1-7-1961 30 సం॥ లోపు వుండవలెను.
ముల్కీ సర్టిఫికెట్లు కలిగి యున్నవారు 1-7-1961 35 సం॥ లోపు వుండవలెను.

గమనిక:- కనీస సాధారణ విద్యాయోగ్యత కంటె యెక్కువ అయినట్టి సాధారణ విద్యాయోగ్యత గలిగి యున్న అభ్యర్థులకు పై వయఃపరిమితి వర్తించదు.

విద్యాయోగ్యతలు:- యూనివర్సిటీకోర్సులకు అర్హతగల ఎస్. ఎస్. ఎల్. సి. లేక హైచ్. ఎస్. ఎల్. సి లేక హైచ్. ఎస్. సి. ప్యాసు లేక మెట్రిక్యులేషన్ లేక కనీస సాధారణ విద్యాయోగ్యత లేక యేదైన సమాన యోగ్యత కలిగి యుండవలెను.

వార్ సర్వీసు అభ్యర్థులు (ఐ. ఎస్. ఎ. సైనికులతోసహా), పూర్వపు బర్మా ప్రభుత్వోద్యోగులు, రక్షణ శాఖనుండి తీసివేయబడిన సైనికులు, సివిల్ సప్లయి శాఖలో తీసివేయబడినవారు లేక పని చేయుచున్నవారు మరియు భారత ప్రభుత్వపు రేషనింగ్ మరియు సప్లయిశాఖలనుండి తీసివేయబడిన అభ్యర్థులకు వయస్సులో కొన్ని తగ్గింపులు గలవు. పాకిస్థాన్ నుండి వచ్చిన శరణార్థులు, ఆర్మీ, నేవీల నుండి తీసివేయబడిన సైనికుల వయస్సు, విద్యాయోగ్యతల విషయములో కొన్ని తగ్గింపులు ప్రవేశపెట్టబడినవి.

కమిషన్ కార్యాలయమునకు దరఖాస్తులు అందజేయుటకు ఆఖరి తేది: 5-8-1961.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములు కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, హైద్రాబాద్-దక్కన్ నుండి పదవి పేరు పేర్కొనుచు లిఖిత పూర్వకముగా వ్రాత పత్రము మరియు స్టాంపు గలిగిన స్వంత అడ్రసు కవరు పంపించిన పొందవచ్చును. అట్టి కవరులేని వ్రాత పత్రము పరిశీలించబడదు.

(గమనిక:- స్వంత అడ్రసుగల కవరు 9 అంగుళముల నిడివి కలిగి 15 న. పై. విలువగల స్టాంపు కలిగియుండవలెను.)

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

గురువారం, జులై 18

[466.4 మీ (740 కిలోసై)]

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00అం-వా, 8-15హిం-వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు (విజయవాడనుండిరిలే). 12-10మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1-50 తె.వా.2-00 శాస్త్రీయ సంగీత 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 ఉర్దూ కార్యక్రమము. 7-30 రెండవ వైపుకూడా చూడండి-బడాయిలోరు ప్రసంగము ఎం. నరసింహారావు, 7.40 విరామ సంగీతం. 7-45 రాగం,తానం,పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో వార్తా చిత్రం, 8-40 విరామ సంగీతం, 8-45 తె.ఎం. డొమింగో: వయొలిన్,9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ నాటక కార్యక్రమము రంగ విథల డి. ఆర్. బెంద్రే రచనకు తెలుగు అనుసరణ, 10-00 మధుసూదన్ జావే 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హాయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలో)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వీణ: నిలయ విద్యాంసుడు. 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 ఎం.ఎ. నరసింహాచారి: దేవర నామ, 1-30 హైద్రాబాద్ ఎవలె, 2-00 ఎస్. బాలచందర్: వీణ, 2 30 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎవలె, 8-00 అం-వా, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన,ప్రసార సమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 షేక్ బిఖార్ సాహెబ్: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదునుండి రిలే), 1-00 షేక్ బిఖార్ సాహెబ్: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా,7-15గ్రామస్థులకార్యక్రమము 7-30 ప్రసంగము (హైద్రాబాద్ నుండి రిలే). 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్నుండిరిలే), 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీనుండి రిలే), 8-40 లలిత సంగీతం, 9-00 అం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9.30 జాతీయనాటక కార్యక్రమము రంగ విథల నాటిక (హైద్రాబాద్నుండి రిలే), 10-00 ప్రకటింపబడును, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

ఆంధ్ర ప్రదేశ్‌లో చిరుధాన్యాల ఉత్పత్తి

హైద్రాబాద్, జులై 11

ఆంధ్ర ప్రదేశ్ మొత్తంలోనూ 1960-61వ సంవత్సరంలో సుమారు 25,78,800 ఎకరాల విస్తీర్ణంలో చిరుధాన్యాలు పండించినట్టు అంచనా. నిరుడు ఇదే కాలంలో దాదాపు 26,96,100 ఎకరాల విస్తీర్ణంలో యీ పైర్లు వేశారు. అంటే యీ ఏడాది యీపంటలు వేసిన విస్తీర్ణం గత సంవత్సరంకంటే 1 శాతం తగ్గిందన్నమాట. పోతే గడిచిన అయిదు సంవత్సరాలకు లెక్కకట్టినసగటు విస్తీర్ణం 26,65,900 ఎకరాలు. దీనికంటె కూడా ఈఏటి విస్తీర్ణం 3 శాతం తక్కువ.

ఈఏడాది యీపైర్లను,శ్రీకుళం, విశాఖపట్నం, గోదావరి, కృష్ణ,ఆదిలాబాదు జిల్లాలలోనిరుదు వేసినంతవిస్తీర్ణంలోనే వేయగా, గుంటూరు, కర్నూలు, హైద్రాబాదు, నిజామాబాదు జిల్లాలలో అంతకంటె ఎక్కువ విస్తీర్ణములోనూ, మిగతా జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోను వేశారు.

గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప, మహబూబ్‌నగరము జిల్లాలలో ఈపైర్లు ఎక్కువగా వేస్తారు.రాష్ట్రంమొత్తంలో ఈపంటలు వేసిన విస్తీర్ణంలో సుమారు 89 శాతం విస్తీర్ణం యీజిల్లాలదే.

తూర్పు గోదావరి,చిత్తూరు,అనంతపురం జిల్లాలలో అనావృష్టిపరిస్థితివల్ల యీ పైర్లకు దెబ్బ తగిలినట్టు తెలుస్తున్నది.

ఈసంవత్సరం దిగుబడి 402,600 టన్నులకు అంచనా కట్టారు. నిరుటి అంచనా ఉత్పత్తి 422,000 టన్నులు, గడచిన అయిదు సంవత్సరాలకు లెక్కకట్టిన సగటు ఉత్పత్తి 414,500 టన్నులు. దీన్నిబట్టి ఈ యేటిఉత్పత్తి అంచనా నిరుటి అంచనాకంటె 5 శాతం, గతఅయిదేళ్ల సగటు అంచనా కంటె 3 శాతం తక్కువైనట్లు తెలుస్తున్నది.

ముద్రణలో నూతన పద్ధతి

వాల్‌స్ట్రీట్ జర్నల్ దిన పత్రిక కృషి

న్యూయార్కు, జులై 11

అమెరికాలో పత్రికల ముద్రణకు వాణిజ్య రీత్యా ఇంతకు ముందెన్నడూ ఉపయోగించని ఎలక్ట్రానిక్ విధానం-ఫాక్సిమిలీ ట్రాన్స్‌మిషన్‌తో ముద్రించిన వాల్‌స్ట్రీటు జర్నల్ పత్రికను దక్షిణ కాలిఫోర్నియాలో వచ్చే ఏడాదినుంచీ ప్రచురిస్తారు.

392 మైళ్ళ దూరాన ఉన్న శాన్ ఫ్రాన్సిస్కోలో సంప్రదాయ సిద్ధంగా తయారవుతున్న ఆ పత్రిక పసిఫిక్ కోస్తా ఎడిషన్‌ను ఈ కొత్త విధానముతో ముద్రించేటందుకు రివర్ సైడ్ (కాలిఫోర్నియా) లో యంత్రాలయ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుంది.

శాన్ ఫ్రాన్సిస్కోలో మామూలు టైపుతో తయారు చేసిన ప్రతి పేజి చిత్రాన్ని టెలివిజన్ మాదిరిగా కేబుల్స్, మైక్రోవేవ్ సర్క్యూట్ల నెట్‌వర్క్ మీద ఎలక్ట్రికల్ పద్ధతి ద్వారా రివర్ సైడుకు పంపుతారు. ఆ ఫిల్మును ప్రత్యేక ప్లేట్లమీద చెక్కి మామూలు న్యూస్ పేపరు ప్రెస్సులో ముద్రిస్తారు.

ప్రతి పేజి ట్రాన్స్‌మిట్ అయేసరికి సుమారు 4న్నర నిమిషాలు పడుతుంది. ఆ పత్రిక శాఖలకు న్యూయార్కు రీసెర్చిలేబరేటరీలో నూతన పరికరాలను ప్రత్యేకముగా పరీక్షించారు.

దక్షిణ కాలిఫోర్నియా,అరిజోనా, యూటా, నెవాడాలలో కొంత ప్రాంతంలో ఉండే సుమారు 70,000 మంది ఈ పత్రిక పాఠకులకు రివర్ సైడులో ముద్రించిన ప్రతులను పంపిస్తారు. గ్రాఫిక్ కళలు, కమ్యూనికేషనలో నూతన విధానాలు అభివృద్ధి చేసేటందుకు రీసెర్చి లేబరేటరీగా కూడా ఆయంత్రాలయాన్ని వినియోగిస్తారు.

1929 లో శాన్ ఫ్రాన్సిస్కోలో ప్రారంభమయిన ఆ పత్రిక కార్యాలయంలో ముద్రించిన ప్రతులను ఉత్తర కాలిఫోర్నియా పసిఫిక్ వాయవ్య ప్రాంతాల పాఠకులకు పంపిస్తూ ఉంటారు.

నగర వార్తలు

చంద్రనగర్ హాట్స్ కాలనీలో రెండువర్గాలమధ్య కొట్లాట

గత వారాంతమున యాకుత్‌పుర సమీపంలోని చంద్రనగర్ హాట్స్ కాలనీలో రెండు వర్గాలకు మధ్య జరిగిన కలహ ఫలితముగా దాదాపు 10మంది గాయపడ్డారు.

కాలనీ గుడిసెల్లో నుండు వారితో కొందరు నాయకుల అనుచరులు ఏదో సాకుతో డబ్బు వసూలు చేయుటకు యత్నించుటతోయీవివాదం ప్రారంభమయిందట. ప్రజలను భయపెట్టి కొందరు నాయకులు డబ్బు వసూలు చేయుచున్నారని కూడ పోలీస్ కు ఫిర్యాదు చేయబడింది డబ్బు చెల్లించని వారిని నాయకులచే నియమితులయిన గుండాలు నానారీతుల హింసిస్తారట. ఈ విషయంలో పోలీస్ కొందరు నాయకులకు వ్యతిరేకముగా కేసు నమోదు చేసుకున్నది.

హైద్రాబాదు హోటల్ పనివారలసంఘనూతన కార్యవర్గం

నిన్న జరిగిన హోటల్ పనివారి సమావేశంలో సికింద్రాబాద్ నగర హోటల్ వర్కర్ల యూనియన్‌ను హైద్రాబాదు హోటల్ కాంగార్ యూనియన్‌లో విలీనం చేయుటకు నిశ్చయించబడినది.

సమావేశంలో హోటల్ పనివారలు యెదుర్కొంటున్న వివిధ సమస్యలను పేర్కొంటూ తీర్మానాలు చేసిన మీదట హోటల్ పనివారి సంఘ కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో యీ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు డా. రాజ్ బహదూర్ గౌర్, శ్రీ యుతులుటి.పి. కృష్ణన్ నాయక్ ఎస్. నాంబమూర్తి, ప్రధాన సంయుక్త కార్యదర్శులు నలాంపాహిదీ కె. శ్రీనివాసరావు, వై. మల్లేశం, షేక్ చాంద్. కోశాధికారి శ్రీ జి. రామన్ నాయర్ మరో 15 మంది సభ్యులుగా ఎన్నికైనారు.

రాజా కందస్వామి ప్రాథమిక పాఠశాల నూతన కార్యవర్గం

సుల్తాన్ బజారులోని రాజా కంధస్వామి ప్రాథమిక పాఠశాల పాలక సంఘసభ్యులు నిన్న సమావేశమైనంతో అధ్యక్ష పదవికి డా॥ మేల్కోటేను ఎన్నుకొన్నారు. మిగిలిన కార్యవర్గానికి ఈక్రిందివారు యెన్నికయినారు ఉపాధ్యక్షులు: శ్రీ పి.కె.వి. సుందరరాజు, కార్యదర్శి శ్రీ పి రాధాకిషన్ నాయుడు, కోశాధికారి శ్రీ పి. పద్మా రావు. మరో 11 మంది సభ్యులుగా ఎన్నికయినారు.

మహేందర్జీ మృతికి యాదవ సభలో శ్రద్ధాంజలి

శ్రీ రాజా ప్రతాపగిరిజీతో 9వ తేది ఆదివారం మధ్యాహ్నము ఆంధ్రప్రదేశ్ యాదవసంఘ అధ్యక్షులు శ్రీ పోలం వీరయ్య యాదవ అధ్యక్షతలో జరిగిన సభయందు జి. మహేందర్ జీ అకాలమరణమునకు సంతాపము ప్రకటించుచూ వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచు తీర్మానించ బడినది. ఈసభకుదాదాపు వెయ్యిమంది యాదవులు హాజరైనారు. శ్రీఎన్. శ్రీరామరెడ్డి (ఎం.పి.) శ్రీమతి సంఘం లక్ష్మీబాయమ్మ (ఎం పి.) శ్రీ ఎం. వి. వీరప్ప శ్రీ జియాచారి శ్రీ మహేంద్రశాస్త్రి, (ఆంధ్రప్రదేశ్ యాదవసంఘం ప్రధాన కార్యదర్శి) శ్రీ గడ్డంమల్లయ్య శ్రీ గిరి బాషయ్య వగైరా ప్రసంగించారు.

సహకార జనసాహిత్య ప్రకాశన సమితి నూతన కార్యవర్గం

పుస్తక ప్రచురణకు పూనుకొన్న సహకార సంస్థ అగు సహకార సాహిత్య ప్రకాశన సమితి సర్వసభ్య సమావేశం గత ఆదివారం వాడుమరాఠీ గ్రంథ సంగ్రహాలయంలో శ్రీ ఆర్. వి. మాధేకర్ అధ్యక్షతన జరిగెను. ఈ క్రింది కార్యనిర్వాహక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడెను. అధ్యక్షులు శ్రీ ఆర్. వి. మాధేకర్, ఉపాధ్యక్షులు శ్రీమగన్‌చంద్ వేది కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మ. కోశాధ్యక్షులు శ్రీ గయాప్రసాదశాస్త్రి. కార్యవర్గ సభ్యులు సర్వశ్రీ రాజకిశోర్ పాండే ఋషిదేవశర్మ, కాశీచంద్రకహా శేఖర్, ఖండవల్లి లక్ష్మీరంజనం, భాగరథి

రాకపోకలు

ధర్మదాయాలు, సహకార శాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గుంటూరు, బ్రాహ్మణకోడూరు, శ్రీశైలంలలో పర్యటించి జులై 14వ తేది సాయంత్రం రాజధానికి వస్తారు.

ఆరోగ్య, వైద్యశాఖా మంత్రి శ్రీ పి విశ్వనాథ రాజు విశాఖపట్నం, కురుపం శ్రీకాకుళంలలోపర్యటించి జులై 14వ తేదీ సాయంత్రం 4-10 గంటలకు నగరానికి చేరుకుంటారు.

పరిశ్రమల మంత్రి శ్రీ పి. రంగారెడ్డి జులై 11 వ తేదీ రాత్రి 8-15 గంటలకు బయలుదేరి తెనాలి వెళ్ళినారు. అల్లూరు, చందోలు, కావూరు పర్యటించి 13 న ఉదయం 6-30 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య జులై 12 ఉదయం 8-30 గంటలకు బయలుదేరి కర్నూలు వెళ్ళి 13 వ తేదీ ఉదయం 9-50 లకు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

వాణిజ్య వ్యాపారాలు

మేసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై11
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	57-00 61-00
గుజ్జులు ,,	62 00 69-00
నెం 19 నెంబర్లు	58-00 62-00
దొడ్డు బియ్యం	55-00 56-50
గర్కలు	54-00 55-00
నానకరాంలు	61-00 69-00
బంగారుతీగెలు	64 50 66-50
గొట్టెబియ్యం	51-00 58-00
24 నెంబర్లు	64-50 66-50
ఎస్. కె. కె. బియ్యం	64 00 66-00
కొత్తసాంబర్లు	66-00 74-50
పాతసాంబర్లు	68-00 76-00
కుసుమబియ్యం	60-00 61-50
వచ్చకొన్నలు	82-00 83-50
వచకొన్నలు	86-00 87-50
తెల్కొన్నలు	38-00 41-00
వసువు	121-00 128-00
కందులు పెద్దవి	40-00 42-00
కందులు చిన్నవి	36 00 57-00
మినుములు	54-00 57-00
సెనగలు	44 00 46.50
పెసలు	57-00 61 00
పులవలు	36-00 37-00
తెల్లం	28 00 42-00
మిరపకాయలు	80-00 130-00
చింతపండు	60-00 95-00
పుల్లిగడ్డ	18 00 21-30
యెల్లిగడ్డ	45-00 70-00
తెల్ల నువ్వులు	125-00 145-00
ఆముదాలు	70-00 72-00
ధనియాలు	84-00 90-00
కుసుమలు	52-00 55-00
యిలాతివల్కు-పెద్దది	118-00 128-00
యిలాతికాయ నం॥18	81-00 90-00
బన్సి గోధుమలు	56 00 61-00
కర్‌బతి గోధుమలు	47-00 55-00
పత్తిగింజలు	81-00 87-00
కందిపప్పు	57-00 59-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	48-00 55-00
మినుపపప్పు	70-00 73.50
పెసరపప్పు	72-00 77-00
పల్కునూనె 10 కిలో	22-62 22-68
కల్నిపిండి	23-00 23-25
అనుములు	36-00 42-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పతనమును తెప్పించుకోవచ్చును

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు
ఫోన్ నెం. 4890.
హైదరాబాదు, జులై 11

బంగారము	141-75
ఆభరణ చీపులు	141-00
సవరన్	94-00
వెండి 100 తు.	289-00
చిల్లర	2-37

4 వ సంయుక్త వారం!
ఉదాత్తమైన సంభాషణలతోను, సంఘటనలతోను, మీలో కరుణామయ భావాలను, సున్నితమైన మనస్తత్వాన్ని పెంపొందించేచిత్రం
భరణీవారి:
బాటసారి

నిర్మాత, దర్శకుడు:
పి రామకృష్ణ.
తా: భానుమతి, నాగేశ్వరరావు, జానకి.
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు. 6-00, 9-30 గం॥
శ్రీనివాస్ -వరంగల్.
—నవయుగ.

జూలై 11 వ తేదీ శుక్రవారం విడుదల
విజై ఫిల్మ్స్ వారి
పియా మిలన్ కీ ఆస్

దర్శకత్వం, సంగీతం:
ఎస్. ఎస్. త్రిపాఠి.
తా: ఉమేశ్, మనోజ్‌కుమార్, జీవన్, నళినీఛోంకర్, సుజాత, డైసీఇరాని, సుందర్.
అశోక్ & మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
—జనతా చిత్రా విడుదల.

14-7-61 శుక్రవారం విడుదల
ఒక పాపి సన్యాసిగామారి ఒక సమయమున బుద్ధ దేవునిపై కత్తి దూసిన విచిత్ర గాథ.
పి ఎ. ఫిలిమ్సు:
అంగుళీమాల
(టెక్నికలర్)
THAI INFORMATION SERVICE CO. Ltd.,

తా: భారత్‌భూషణ్, నిమ్మి, అనితగుహ, అచలసహదేవ్, ఉల్లాస్, మన్‌మోహన్‌కృష్ణ, పాలెన్.
దర్శకత్వం: విజై భట్.
సంగీతం: అనిల్ బిశ్వాస్.
ప్రభాత్ హైద్రాబాద్.
అలంకార్ సికింద్రాబాద్.
—జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

జెమినీ వారి
ఘుంఘుట్
(హిందీ)
తా: వీనారాయ్, ఆపారేశ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.
17 వ సంయుక్త వారం!
బసంత్- హైద్రాబాద్ (కాచిగూడబస్ స్టాండ్ వద్ద.)
(Bahar) ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి
సదాశివ బ్రహ్మం కథావస్తువు ప్రేక్షకుల తన్మయుల జేయుచున్నది.
—దక్కన్ క్రానికల్.
కె పి. ఆర్. ప్రొడక్షన్స్ వారి
కన్నకొడుకు
(తెలుగు)

తా॥ జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ, పేకేటి.
దీపక్ హైద్రాబాద్ ఆటలు: 2-45, 6-15, 9-30.
మినర్వా సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30.
లక్ష్మి వరంగల్
దీపక్‌లో ప్రతిరోజు సా॥ 2-45 లకు మ్యాటినీ.
(Nima) —పూర్ణా విడుదల.

మాయా సబ్బు వాడిన మీకు ఆహ్లాదము కలుగును
మాయా
మృదువు మరియు సమృద్ధియుగు నురుగు నున్ని తమగు పరిమళముగల మాయా


స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి
Bhatia SOM & Tel.

అయూబ్ అమెరికా ప్రయాణానికై 'మాల్ మసాలా'

జనరల్ షేక్ కాశ్మీర్ ప్రకటనపై ఢిల్లీ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 11

కాందిశీకుల చరాస్తి వ్యవహారాల విషయమై భారతపునరావాసమంత్రితో చర్చలకు కలకత్తా వచ్చిన పాకిస్తాన్ పరిహద్దు వ్యవహారాల మంత్రి జనరల్ షేక్ కాశ్మీరసమస్యనుగురించి పత్రికా విలేఖరుల గోష్ఠిలో కావించిన రిమార్కులపట్ల ఢిల్లీ అధికార వర్గాలవారు ఆశ్చర్యం ప్రకటించారు.

కాశ్మీర్ సమస్య వివిధ అంతర్జాతీయ సమావేశాల్లో 14 సంవత్సరాల నుండి చర్చించబడుతూనే ఉంది. అయితే ప్రధాని నెహ్రూతో షేక్ చర్చలు జరిపిన 45 నిమిషాల సమయంలోనే ఏదో పరిష్కార మార్గం దొరుకుతుందనుకోడం భ్రమఅని ఢిల్లీ వర్గాలు వ్యాఖ్యానించాయి.

పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అమెరికా ప్రయాణానికి వెనుక మాల్ మసాలా తయారు చేయడానికి జరుగుతున్న కృషిలో షేక్ కాశ్మీర్ ప్రస్తావనలు కూడా ఒక భాగమని ఢిల్లీ వర్గాలు పేర్కొన్నాయి. 14 సంవత్సరాల స్వాతంత్ర్యంలోనూ జనరల్ ఎన్నికలే జరగని పాకిస్తాన్‌లోని నియంతలు మూడోసారి ఎన్నికలు జరుపుకొనమన్న జమ్మూ-కాశ్మీర్ వ్యవహారంలో ప్లెబిసైట్‌ను కోరడం హాస్యాస్పదమేనని కూడా యీ వర్గాలు తెలిపాయి.

"కటాంగా" స్వాతంత్ర్యోత్సవాలు

సమితి పాల్గొనబోదని ప్రకటన

లియోపాల్డువిల్, జులై 11

కటాంగా స్వాతంత్ర్యోత్సవాల్లో ఐక్యరాజ్య సమితి పాల్గొనబోదని నిన్న సమితి ప్రతినిధి ఒకరు స్పష్టపరిచారు. ఒక వేళ ఆ ఉత్సవాల్లో సమితి పాల్గొన్నట్లయితే అది కటాంగా ప్రత్యేకతను గుర్తించినట్లే కాగలదని ఆయన అన్నారు.

కాంగో ఒకే యూనిట్‌గా సమితి గుర్తిస్తున్నది.

లియోపాల్డువిల్‌లోని యితర దేశాల దౌత్య ప్రతినిధులు కూడా యిదే నిర్ణయంగైకొని ఎలిజబెత్‌విల్‌లోని తమ ప్రతినిధులను ఆదేశించారు.

హెలికాప్టర్ వేగంలో కొత్త రికార్డు

వాషింగ్టన్, జులై 11

హెలికాప్టర్ యానంలో నూతన ప్రపంచరికార్డుసాధించినట్లు అమెరికా తెలిపింది. సేవీసికోర్‌స్కీ హెచ్.ఎస్.ఎస్-2 హెలికాప్టర్ ఒకటి గంటకు 192.9 మైళ్ళ చొప్పున 3 కిలోమీటర్ల దూరం సూటిగావయనించినదనిరక్షణ శాఖ ప్రకటించింది.

1959 నవంబరులో రష్యన్ ఎమ్ ఐ ఎల్-6 క్లోజ్‌డ్ సర్కిట్‌లో 100 కిలోమీటర్లు పయనించినప్పుడు గంటకు 166.6 మైళ్ళు వేగం అందుకొన్నదని అధికార పూర్వకముగా నమోదు చేశారు.

బదరీనాథ్‌లో శ్రీరామ మహాక్రతువులు

వైఖానసాశ్రమంలోకూడా క్రతునిర్వహణ

హైద్రాబాద్, జులై 11

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం రామానుజ జీయర్ స్వామివారిచేత యావద్భారత దేశ కార్యక్రమముగా జరుపబడుచున్న 108 శ్రీరామ మహాక్రతువులలో తొమ్మిదవ క్రతువు హిమాలయ పర్వతములోని పరమ పవిత్ర స్థానమగు బదరీనాథ్‌లో పూర్తి చేయబడినది. ఉత్తర ప్రదేశ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు యథావిధిగా శ్రీరామ మహాక్రతు స్తంభమునకు శిలావిన్యాసమునుగావించిరి.

బదరీనాథునకు 5 మైళ్లదూరములో గల హనుమాన్ బట్టియను వైఖానసాశ్రమ స్థలమున శ్రీ జియ్యర్ స్వామి వారిచే పదవ శ్రీరామ మహాక్రతువు ప్రారంభింపబడినది కూడా. ఇచ్చట ఆంజనేయులవారు ఇప్పటికిని చిరంజీవులై శ్రీ రామనామ జారకమును జపముచేసుకొనుచున్నారని పురాణ ప్రసిద్ధమై యున్నది. వెనుక భీమునకు హనుమంతుడిచ్చటనేదర్శనమిచ్చి వరమునుగ్రహించిరని భారతమున వర్ణింపబడినది. ఇచ్చట శ్రీ విఖనస మహర్షి గొప్ప యజ్ఞము చేసినటుల స్కాంద పురాణమున కలదు. ఆయన యజ్ఞమున క్షీరమును సమర్పించెనని ఒక ధారకు క్షీరగంగా యనియు నేతిని సమర్పించెనని మరియొకధారకు ఘృతగంగయనియు హిరణ్యమును సమర్పించెనని మరియొక ధారకు కాంచన గంగయనియు ఇప్పటికిని వ్యవహార ప్రసిద్ధి కలదు. ఇచ్చట యెచ్చట త్రవ్వినను శ్రీ విఖనస మహర్షిచే హోమమొనర్పబడిన సమిధలు యవలు తిలలు, బొగ్గులు ఇప్పటికిని దొరకుచున్నవి. ఇట్టి పవిత్ర స్థలమున పదవ శ్రీరామ మహాక్రతువు శ్రీ జియ్యర్ స్వామివారిచే జరుపబడుచుండగా గతనెల 18 వ తేదిన ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఇచ్చటకి కూడా విచ్చేసి ఇచ్చటను కూడా పదవశ్రీరామమహాక్రతు స్తంభమునకు శిలావిన్యాసమును గావించిరి. స్తంభ నిర్మాణము జరుగుచున్నది. మరో రెండు దినాలలో 18 వ తేదీన యీ పదవ క్రతువు పూర్తిచేయబడి స్తంభ ప్రతిష్ఠ జరుగగలదు. భారతదేశమున నలుమూలల నుండి భక్తులు పంపిన శ్రీరామ కోటి పత్రములు (వాగితములు) ఆస్తంభములలో ఆవాడు ప్రతిష్ఠింపబడును. పిమ్మట శ్రీ జియ్యర్ స్వామివారుతిరిగి బదరీనాథునకు విచ్చేసి మరి మూడు శ్రీరామ మహాక్రతువులను అచ్చటనే జరిపించగలరు. ఇప్పటికి యీ క్రతువులను సందర్శించుటకు 4 స్పెషల్ రైళ్ల బోగీలలోను విడిగను సుమారు అయిదారు వందల మంది భక్తులు ఆంధ్ర ప్రాంతమునుండి విచ్చేసి క్రతువును సందర్శించుకొని తిరిగి వెళ్ళిరి.

చండీగఢ్‌కు స్థాపత్య నిపుణుల సంఘం బహుమతి

ప్యారిస్, జులై 11

పంజాబ్ రాజధాని చండీగఢ్‌లో సచివాలయ భవనాలు, అసెంబ్లీ భవనాల నిర్మాణంలో చూపబడిన ఉత్తమ స్థాపత్యకళకు అభినందన సూచకంగా స్థాపత్య నిపుణుల సంఘమువారు 1961 గ్రాండ్ ప్రిక్స్ బహుమతిని చండీగఢ్‌కు ఇచ్చారు.

ప్రఖ్యాత ఫ్రెంచి ఆర్కిటెక్టు ఎం. వేకార్బూజియర్ చండీగఢ్‌లో భవనాలను డిజైన్ చేశాడు.

అక్టోబరులో యీ బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది.

జెనీవాకు శ్రీ మీనన్ చేరిక

జెనీవా, జులై 11

భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ లావోస్ అంతర్జాతీయ సమావేశంలో భారత ప్రతినిధి వర్గానికి నాయకుడుగా వ్యవహరించేందుకు యీ వేళ జెనీవా చేరారు. రాత్రి ఆయన విమానంలో బొంబాయినుండి బయలుదేరి ఉన్నారు.

ఈయేడే అమెరికాకు నెహ్రూ ప్రయాణం

వాషింగ్టన్, జులై 11

భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ సంవత్సరంలోనే ఎప్పుడో అమెరికాకు రాగలరని వైట్‌హౌస్ భావిస్తున్నది. అయితే తేదీ వివరాలు యీ వర్గాల వారు తెలుపజాలక పోతున్నారు.

పాట్నా జిల్లాలో కలరాకు 189 మంది బలి

పాట్నా, జులై 11

పాట్నా జిల్లాలో యీ యేడాది జనవరి నుండి జూన్ వరకు కలరావల్ల భేదివ్యాధివల్ల 189 మంది చనిపోయారని అధికారికంగా తెలియవచ్చింది.

గ్రామ వార్తలు

ఖమ్మంజిల్లాకు మరిరెండు హరిజన హాస్టళ్లు

ఖమ్మం, జులై 11

ఖమ్మంజిల్లాలోని గోకినేపల్లి, శుభ్రవీడు గ్రామాలలో రెండు హరిజన వసతిగృహాలు ఏర్పాటుచేయబడ్డాయి. విద్యార్థులకు వసతిగృహము కల్పించుటకుగాను శ్రీ కె. శాంతయ్య పలువురి సహాయ సహకారములతో కృషి చేశారు. గోకినేపల్లిలోని హరిజన హాస్టల్‌కు శ్రీ గాంధీ హరిజన హాస్టల్ అని పేరుంచబడింది. దీనికి అధ్యక్షులుగా శ్రీ ఎలంపల్లి రామచంద్రయ్య, కార్యదర్శిగా శ్రీ రావ వెంకటకోటయ్య ఎన్నికయినారు.

శుభ్రవీడు గ్రామంలోని హరిజన హాస్టల్‌కు అధ్యక్షులుగా శ్రీ ఆర్. భువనసుందరరెడ్డి, కార్యదర్శిగా శ్రీ గండ్రి రామచంద్రరావు ఎన్నికయిరి.

ఈ రెండు హాస్టల్‌లు ఈ నెలలో తెరవబడుతాయనితెలుస్తున్నది. వీటికి ప్రభుత్వ సహాయము త్వరలో లభించగలదని ఆశించబడుతున్నది కూడా. (ఒ.వి)

ముసాపేట ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు

(స్వ. వి)

ముసాపేట, జులై 11

ముసాపేట గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ నూతనఎన్నికలు 8 వ తేదీన జరిగి శ్రీ అయ్యపురెడ్డి (విద్యార్థి)అధ్యక్షులుగా శ్రీ వి. డి. విజయప్రకాశ్ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ఈ ఉన్నత పాఠశాలలో 11 వ తరగతికి శ్రీ కె. రాంచంద్రారెడ్డి (జిల్లా పరిషత్ అధ్యక్షులు) 14 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవము జరుపనున్నారు. అదే సందర్భమున శ్రీ కె. శిద్దిలింగప్ప (జిల్లాకాంగ్రెసుకమిటి అధ్యక్షులు) క్రొత్తగా నిర్మించబడిన భవనము ప్రారంభోత్సవము జరుపుదురు.

వన మహోత్సవం

చీరాల, జులై 11

వనమహోత్సవ సందర్భమునఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ జి. కోటయ్య భూమి లో ఈపూరిపాలెం మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ బూదాటి వీరాస్వామి సరుగుడుచెట్లు నాటారు.

తత్వానందస్వామి జయంతి

పామర్రు, జులై 11

స్థానిక శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో భారతీ సమితి యధ్వర్యమున శ్రీ తత్వానందస్వామి జన్మ దినోత్సవం 8 వ తేదీనజరిగింది. శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు సభకుఅధ్యక్షత వహించారు. శ్రీ యుతులు టి. వీరాంజనేయులు చాగంటిశరభయ్య శ్రీ తత్వానందస్వామి దేశ సేవను శాఘాసేవను గొనియాడారు.

సోంపేటలో కన్యకా పరమేశ్వరి సత్ర భవనం

సోంపేట, జులై 11

సోంపేటలో స్థానిక వైశ్యసంఘంచే నిర్మించబడ్డ శ్రీ కన్యకా పరమేశ్వరి సత్ర భవనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య యీనెల 6 వ తేది ఉదయం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ బి. రాజగోపాలరావు యం. పి. శ్రీ లుకలాపు లక్ష్మణదాసు యం. యల్. ఏ (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు), తిరుపతి దేవస్థానముల కమిటీ అధ్యక్షులు శ్రీ పి. ఎస్. లప్పారావు, ఎం.ఎల్.ఏ సత్ర నిర్మాణానికి తోడ్పడ్డ దాత శ్రీ ఎ. తవితయ్య, శ్రీ బెండి కూర్మన్న, ఎం. ఎల్. సి. శ్రీ టి. పాపారావు, ఎం. ఎల్. ఏ; శ్రీ గున్న య్య ఎం. ఎల్. ఏ, శ్రీ ఉప్పాడ రంగబాబు, ఎం. ఎల్. ఏ. ప్రభృతులు హాజరయినారు. ముఖ్యమంత్రి యీ సందర్భములో చేసిన ప్రసంగములో యీసత్ర భవనమును నిర్మించుటకయి కృషిచేసిన వారిని అభినందించి భవనము పైఅంతస్తును కట్టవలసిందని సలహాయిచ్చారు. శ్రీ వడ్డి విశ్వనాథరావు (మందసా పంచాయతీబోర్డు అధ్యక్షులు) వందన సమర్పణ చేశారు. తర్వాత ముఖ్యమంత్రి ఆరోగ్య వరంలోని వైద్యశాలను సందర్శించారు.

మధ్యాహ్నము శ్రీ సంజీవయ్య, జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి న్యాయవాదుల సంఘ కార్యక్రమానికీ, పంచాయతీ సమితి సమావేశానికి హాజరైనారు. అనంతరము శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. సభకు 5 వేలమంది ప్రజలు హాజరయినారు.

ఉడిపి పెజావూర మఠం అధిపతి శ్రీ విశ్వేశ తీర్థ స్వామిజీ లింగంపల్లి బాగ్‌లోని శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనంలోరోజూసాయంత్రం 6-30 లకు భగవద్గీతోపన్యాసాలిస్తారు.

కాశ్మీరు సమస్య:

గోటితో చాలు, గొడ్డలివరకూదేనికి?

పాక్ ప్రముఖులంతా నెహ్రూ ముందు పిల్లులే, బయటికిపోయి పులుల్లా గాండ్రిస్తారని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్

బొంబాయి, జులై 11

పాకిస్థాన్ దళాలు ఏమాత్రమైనా కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘిస్తే తగుసమయంలో, తగుప్రదేశంలో, తగిన రీతిని భారతదేశం జవాబివ్వగలదని గతరాత్రి యిక్కడనుండి జెనీవాకు బయలుదేరి వెళ్ళుతూ భారతరక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక చేశారు.

సొంతభూభాగంనుండి ఒక్కఅంగుళమైనా పరాయివారికి యివ్వడానికి దేశాధ్యక్షునికి గాని, ప్రధానికి గాని భారత రాజ్యాంగం ద్వారా అధికారమే లేదనీ రాజ్యాంగాన్ని మార్చికూడా అలాచేయడానికయినా ప్రజాభిప్రాయం సుముఖంగా లేదనీ శ్రీ కృష్ణమీనన్ ప్రకటించారు.

బలవంతాన ఎదుటివర్గం యుద్ధానికి పురికొల్పి యుద్ధరంగంలోకిదింపితే తప్ప యుద్ధంమినహా తదితర అన్ని విధానాలద్వారా భారతదేశ సమగ్రతను తాము పరిపోషించుకుంటామని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు.

బొంబాయిపౌరుల కాశ్మీర్ కమిటి ఆధ్వర్యాన గతరాత్రిజహాంగీర్ హాల్లో జరిగినసభలో శ్రీ మీనన్ ప్రసంగిస్తూ యుద్ధవిరమణరేఖ దాటివచ్చినవారు నిరాయుధులయితే వారిని స్వాధీనపరుచుకొని వారెక్కడికి తిరిగి పోదలిస్తే అక్కడికి పంపించేట్లు చేస్తాం; వారే సాయుధులయితే భారత సేన వారినాహ్వానిస్తుంది, తగురీతిని జవాబిస్తుంది. అయితే చిన్నదోమను చంపడానికి పెద్దసుత్తినిప్రయోగించేవాళ్లం మాత్రంకాము అని శ్రీ కృష్ణమీనన్ హెచ్చరించారు. గోటితోపోయేదానికి గొడ్డలి ప్రయోగించాల్సినంతఅవసరం ఇండియాకు లేదన్నారు.

భద్రతామండలి తీర్మానం రెండు భాగాలుగా ఉంది. మొదట పాకిస్తాన్ సేనలు వైదొలగాలన్నది ఒకభాగం, అది జరిగితేనే రెండో భాగము లోని అంశం అమలుజరిగే అవకాశంవస్తుంది తన సేనల్ని పాకిస్థాన్ ఉపసంహరించకపోగా యుద్ధ నినాదాలు ప్రచారాలు ప్రారంభిస్తున్నది; సాగిస్తున్నది. మరో విషయం. కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి ప్లెబిసైట్ ఒకేఒకమార్గం కాదు, సూచింపబడిన అనేక మార్గాలలో ప్లెబిసైట్ఒకటి అని మరువరాదు అని శ్రీ కృష్ణమీనన్ వివరించారు.

యుద్ధవిరమణ ఒప్పందం ప్రకారం అంగీకరింపబడినన్ని సేనలకు మించి కాశ్మీర్‌లో ఇండియా ఎక్కువసేనల్ని ఉంచలేదు. పలుదేశాలనుండి కాశ్మీర్‌కు విచ్చేస్తున్న అనేకమందియాత్రికులు పర్యటకులవలన ఈ సంగతి సువిదితమే కాగలదు. కాశ్మీర్ విషయంలో రహస్యమేమీ లేదు. యుద్ధవిరమణ అనంతరం కాశ్మీర్ ఎంతో ఆర్థిక ప్రగతిని సాధించింది. కాశ్మీర్‌లో యీనాడు ఖూస్వాములు లేరు, నిరుద్యోగసమస్య కూడా లేదు అని శ్రీ మీనన్ తెలియజేశారు.

పాకిస్థాన్ నాయకుల ప్రలాపాల్ని గురించి ప్రస్తావించి శ్రీ మీనన్ యీ పాకిస్థాన్ ప్రముఖులంతా ప్రధాని నెహ్రూముందు పిల్లులలాగా మెలుగుతారనీ, బయటకుపోయి పులులలాగా గాండ్రిస్తారనీ అన్నారు.

ఈ సమావేశానికి మాజీ గవర్నర్ శ్రీ మంగళదాస్ పక్వాసా అధ్యక్షత వహించారు.

మేయర్‌చే పాతభోయిగూడా సందర్శన

హైదరాబాదు, జులై 11

హైదరాబాదు మేయర్ శ్రీ వేద ప్రకాశ్ దుసాజ్ మున్సిపల్ కమిషనర్ శ్రీ లోకనాథం, అడిషనల్ నగర యింజనీర్ శ్రీ వేణుగోపాల్, తాత్కాలిక అడిషనల్ వైద్యాధికారి డా॥ గోవిందరామ్, అసిస్టెంటు యింజనీర్ శ్రీ సుధాకర్, వార్డు కార్పొరేటర్లు కె. నరసింహ, మొహినీన్ బేగ్, కార్పొరేషన్ సిబ్బందితో కూడి నిన్న పాతభోయిగూడ నిరోజక వర్గాన్ని పరిశీలించారు వీరంతా నిరోజకవర్గ వివిధ ప్రాంతాలలో పర్యటించి ప్రజావసరాల నెన్నింటినో గ్రహించారు. వీరి పర్యటన దాదాపు 2 గంటల పాటు సాగింది.

బొంబాయి నగరం చెర్వులు

బొంబాయి, జులై 11

బొంబాయి నగరానికి నీటిని సరఫరా చేసే రెండు చెర్వులకు ఈ వర్షాకాల ఆరంభంనుండి పూర్తిగా నీరు లభించినది. ఈ సంవత్సరం పూర్తిగా ఈ నీరు సరిపోగలదు. వినియోగస్థుల వైతరణ, తాన్సా చెర్వులు.

నవాబ్‌పేటలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

జనగాం, జులై 11

గత మాసము 27 నుండి 29 వరకు జనగాం పంచాయత్ సమితి ఆధ్వర్యమునవాబ్ పేటలోగ్రామసహాయకుల శిక్షణ శిబిరము నిర్వహింపబడింది. వ్యవసాయ దారులు, యూత్ క్లబ్ సభ్యులు, యితరులు దాదాపు 66 గురు యీ శిబిరములో పాల్గొన్నారు. శిబిర స్థలమున ఒక ప్రదర్శన కూడా యేర్పాటు చేయబడింది. శిబిరము నిర్వహింపబడిన కాలములో వ్యవసాయము తదితర విషయాలను గూర్చి ప్రయోగాత్మక ప్రదర్శన జరుపబడినవి.

వడ్లకొండలో హరిజన దినోత్సవం

జూన్ 30 న జనగాం సమితి వడ్లకొండ గ్రామములో హరిజన దినోత్సవము జరుపబడింది. కార్యక్రమం ప్రభాతఫేరీతో ప్రారంభమైంది. విద్యార్థుల ఊరేగింపు తీశారు. స్థానిక పాఠశాల భవనములో ఒక నూతన గదిని నిర్మించేందుకై శ్రమదానము చేయబడింది. హరిజన దివసాన్ని పురస్కరించుకొని హరిజనులు చేరకుండా యున్న ఆంక్షలు ఒకభావిపై తొలగించబడినవి. పెక్కు హరిజన పిల్లలు అందు స్నానాలు చేశారు. ఒకపూజ నిర్వహించి అగ్రవర్గాల వారికి హరిజనులు ప్రసాదము కూడ పంచారు. అంటరాని తనము వలన కలుగు నష్టాలను గూర్చి ఉపన్యాసాలివ్వబడినవి. క్రీడలు నిర్వహించి తగు బహుమతులు కూడ పంచబడినవి.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారతాధ్యక్షుని తరపున ఇండియన్ రైల్వేల చట్టపు 55, 56 సెక్షనుల ప్రకారం సికింద్రాబాద్ గుడ్స్ అండ్ పార్సిల్స్ ఆఫీసులో ఎవరికి హక్కులేని, సంబంధించిన వస్తువులు సికింద్రాబాద్ అన్ కనెక్ టెడ్ గుడ్స్ హార్సిల్స్ ఆఫీసులోని నోటీసుబోర్డులో ప్రదర్శించబడినప్రకారము 30-7-1961 ఆదివారం ఉ॥ 10-0 గం॥ బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. వేలంకు సంబంధించిన వస్తువులు సరైనవి నిరూపించుటకు రైల్వేఅధికారులు బాధ్యత వహించరు. మరియు వేలం వస్తువులను తీసివేయుటకు హక్కు గలిగియున్నారు. అమ్మకమునకు వుంచబడిన వస్తువులను 29-7-1961 శనివారం ఉదయం 11-0 నుండి 1-0 గం॥ 2-0 నుండి 5-0 గం॥ వరకు తనిఖీచేసుకోవచ్చును.

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఇంటి నెం. 17-2-1101 రెండంతస్తుల మిద్దె ఇల్లు రైసు బజారులో శ్రీ కాటా ఆంజయ్య తండ్రి కాటా శేషాద్రి వద్దనుంచి నేను కొనుటకు విషయములో యీ ఇంటికి హక్కుదారులు గాని మరేవిధమైన లావాదేవీ లున్నవారు గాని యీ పేపరులో ప్రచురించిన ఒక వారము లోగా యీక్రింది చిరునామా వారికి ఏవిధమైన ఆక్షేపణ లున్ననూ తెలుపుకోవలెను. తరువాత వచ్చు ఆక్షేపణలకు నాకు ఏ విధమైన సంబంధము లేదు.

ఇట్లు

కాళే నాగశయనం,

H. No. 16-3-71 to 73.

కేశవకుటీర్,

చెంచలగూడ, హైదరాబాద్.

ఎల్లప్పుడు ఆనందంగా వినుటకు

RESA

RADIOS



జె 60 మోడల్
5 వాల్వ్స్ ఎ. సి. 3 బ్యాండ్స్ లక్కచేయబడిన వుడెన్ క్యాబినెట్ 2 శబ్దపేటికలు.
ధర: రు. 220/- నెట్
సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ స్థానిక పన్నులు అదనము.



బి ఎస్ 5 మోడల్
6 వాల్వ్స్ ఎ. సి. 5 బ్యాండ్స్ లక్కచేయబడిన వుడెన్ క్యాబినెట్ 2 శబ్దపేటికలు.
ధర: రు. 370/- నెట్
సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ స్థానికపన్నులు అదనము.

* ప్రపంచ ఖ్యాతి గాంచినవి * ట్రిపికలైజ్డు పరికరములు
* ఒక సంవత్సరం గ్యారంటీ.

తయారుచేయువారు:

రీసాకంపెని

సేల్స్ ఆఫీసు: పి. బి. 3755, 3/16, మౌంట్ రోడ్, మద్రాసు-2.
ఫ్యాక్టరీ: బి. 8 & 9, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి మద్రాస్-32.
గ్రామ్స్: "అసెంబ్లర్" ఫోన్: 84880

టెండర్ నోటీస్

ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్స్ అండ్ మెస్‌కు దిగువ పదార్థముల సప్లయిచేయుటకు సీల్డుటెండర్లు 19-7-1961 బుధవారం సా॥ 2-0 గం॥ యీ కార్యాలయమునకు అందునట్లు పంపవలెను.

1. బియ్యం
2. గోధుమలు
3. కిరోసిన్
4. తినదగు నూనెలు
5. వంట చెఱకు
6. పాలు

సప్లయి నిబంధనలు డిపాజిట్ పైకము యొక్క నిబంధనలతో గల టెండర్ రేట్ ఫారములు ఛీఫ్ వార్డెన్, ఉస్మానియా యూనివర్సిటీ కార్యాలయము నుండి ప్రతి అంశమునకు విడిగా ఫారమునకు రు. 3/- చెల్లించి పొందవచ్చును.

టెండర్లు అదేరోజు సా॥ 3-30 గం॥ యీ కార్యాలయంలో తెరువబడును.

(డబ్ల్యూ. జి. లాజరస్)
అసిస్టెంట్ ఛీఫ్ వార్డెన్.

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ

టెండరు ప్రకటన

రాష్ట్ర పోలీసు శాఖ లోని పురుషుల నిమిత్తం 21, 150 కాకి సెల్యులర్ షర్టులు, 27,000 జతల కాకీడ్రిల్ పాంట్లు కుట్టడానికి సీలుచేసిన టెండర్లు కోరబడుతున్నాయి. టెండర్లపై "ఆంధ్రప్రదేశ్ పోలీసులకు (పురుషులకు) డ్రెస్ కుట్టడానికి టెండరు" అని విడిఅక్షరాలతో వ్రాసి, దానిని శ్రీ ఎ. యస్. బాలరాజ్ మొదలియార్, ఐ. పి. యస్., అసిస్టెంట్ పోలీసు ఇన్‌స్పెక్టర్- జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు చిరునామాకు 1961 జూలై 22 శనివారం సాయంత్రం 5 గంటలకల్లా అందేటట్టు పంపాలి.

2. షరతులు, కుట్టుకు సంబంధించిన ఇతర వివరాలు ఈ కార్యాలయంలో పనిరోజుల్లో ఉదయం 10-30 గం. సాయంత్రం 5 గంటల మధ్య ప్రత్యక్షంగా గాని లేదా తగిన స్టాంపులు అంటించిన కవరు పంపి గాని తెలుసుకోవచ్చు.

(సం) ఎ. యస్. బాలరాజ్ మొదలియార్,
పోలీస్ ఇన్‌స్పెక్టరు- జనరల్ ఐ. పి. యస్.,
కార్యాలయం అసిస్టెంట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్-జనరల్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు,
తేది 6-7-1961

శక సంవత్సరం 1883.

నేడే చూడండి! నేడే చూడండి!

బి. ఆర్. ఫిలిమ్స్ వారి:

BR FILMS

కానూన్

జమ్ ఖుద్ అజంతా
(పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్)
హైదరాబాద్. సికింద్రాబాద్.
రెండు థియేటర్లలో నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
ఆటల వేళల్లో అడ్వాన్స్ బుకింగ్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

ప్రేక్షకుల కోరికపై 14-7-61 నుండి

ప్రకాష్- మంగళ్‌హాట్

చిత్రా- సికింద్రాబాద్‌లో చూపించబడును.

ఫిల్మ్ యు గ్స్:

ఆస్ కా పంచి

8 రోజులు మాత్రమే.

అశోక్- హైదరాబాద్.

మనోహర్- సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-15, 9-30.

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

24 వ సంయుక్త వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

సస్రాల్

సంగీతం:- శంకర్ జైకిషన్

రాయల్- హైదరాబాద్

నేడు 8 ఆటలు: 3-00, 6-15, 9-30.

ఆఖరి వారము!

ప్యారడైజ్- సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-15, 9-30.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

నేడు, రేపు

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

సదారమ

జానకి, రాజ్‌కుమార్, రేలంగి.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

6 వ మహత్తర వారం

శ్రీ కృష్ణ కుచేల

తా॥ కన్నాంబ, సి. యస్. ఆర్, రఘురామయ్య, ముక్కామల

సాగర్- హైద్రాబాద్.
ఆటలు: 6-00, 9-30

అలంకార్- సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30

రామా- వరంగల్.

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

8 వ సంయుక్త వారం!

మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు

జూపిటర్స్:

కత్తి పట్టిన రైతు

తా॥ ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి. మధురం.

రాహత్ రీగల్
ముషీరాబాద్ ఖైరతాబాద్
ఆటలు: 6-00, 9-30 గం॥

సెలెక్ట్- బొల్లారం
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

9 వ సంయుక్త వారం!

సిందూర్ ఫిలిమ్స్ సమర్పించు

ఎవరు దొంగ?

తా: బి. సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప.

జగత్ రామేశ్వరి
సైదాబాద్ మిర్జాలగూడ
జైహింద్ సూర్యాపేట్
ఆటలు: 6-0, 9-30.

—ఉదయశ్రీ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. at the Golkonda Printing Press, Hyderabad A.P